# కర్నూలు । నంద్యాల వార్త

26 మార్చి , 2025 బుధవారం పేజీలు 4


## పేదలకు బాసటగా సిఎం రిలీఫ్ ఫండ్ : ఎమ్మెల్యే బుడ్డా

: చెక్కులను పంపిణి చేస్తున్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి



**వెలుగోడు, మార్చి 25, ప్రభాతవార్త:** పేదలకు బాసటగా సిఎం రిలీఫ్ ఫండ్ అండగా నిలుస్తుందని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్వగ్రామం వేల్పనూరు నందు నియోజకవర్గానికి చెందిన 58 మంది వివిధ అనారోగ్య కారణాలతో చికిత్స పొ ంది ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం ధరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ.50 లక్షల విలువైన చెక్కులు అలాగే సిఎం ఏజెవై పథకం కింద ముగ్గురు లబ్దిదారులకు మంజూరైన రూ.3 లక్షల విలువగల చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్యం పరంగా అపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకతీతంగా కేవలం అర్హతే అధారంగా సిఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు. చెక్కులు అందుకున్నవారు మాట్లాడుతూ వైద్యసహాయం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందించిన నిధులు తమకు అందేలా కృషిచేసిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## కుడా అప్రూవల్ లేని లే అవుట్లను కొని మోసపోకండి



**కర్నూలు హాస్పిటల్, మార్చి 25, ప్రభాతవార్త:** కుడా అప్రూవల్ వున్న ప్లాట్లను మాత్రమే కొనుగోలు చేయాలని కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ ్వర్లు పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 2017లో కుడా ఏర్పాటు చేయడం జరిగిందని గతంలో కూడ కుడా చైర్మన్‌గా నేనున్న సమయంలో అభివృద్ధి బాటలో నడిపించడం జరిగిందని వైకాపా ప్రభుత్వంలో ఎన్నో అక్రమాలు జరిగినట్లు కూటమి ప్రభుత్వం గుర్తించిందని తెలిపారు. ప్రజలు విజ్ఞప్తి చేస్తున్న ఎవరైనా ప్లాట్లు, ఇండ్లస్థలాలు కొనాలని ఉద్దేశించే వారు కుడా అప్రూవల్ ఉందో లేదో తప్పనిసరిగా చసుకోవాలన్నారు. 2017కు ముందు ప్లాట్లకు అయితే ఈసి అప్రూవల్ ఉండాలని, ఈ అప్రూవల్స్ ఉన్నవాటిని మాత్రమే ప్రజలు కొనుగోలు చేయాలని సూచించారు. మంత్రాలయం కేంద్రం రాఘవేంద్రస్వామి సన్నిధిలో చాల మంది నాన్ లేఅవుట్స్, ప్లాట్లు, ఇళ్ళస్థలాలు వేయడం జరిగిందని అక్కడ చాల మంది ఇంటికి అప్రూవల్ తీసుకొని పంచాయితీ సెక్రెటరీతో జీ+2 అనుమతి తీసుకొని ఐదు అంతస్థులు నిర్మించారని ఇలా 80 లాడ్జీలు నిర్మించారని వీరి నుండి కుడాకు రావాల్సిన బకాయిలు రాకుండా ఉన్నాయని వారు కుడా అప్రూవల్ తీసుకోకుండా ఉన్నారని వీరందరికి నోటీసులు ఇవ్వడం జరిగిందని, పంచాయితీ సెక్రెటరికి కూడ నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు. కుడాకు ఆదాయం తీసుకురావాల్సిన బాధ్యత తనపై ఉందని అప్రూవల్స్ విషయంలో నిఖచ్చిగా వ్యవహారిస్తామన్నారు. ఆదాయం లేకుండా అభివృద్ధి సాధ్యం కాదని ఆత్మకూరు, పత్తికొండ, మంత్రాలయం, ఆదోని, ఎమ్మిగనూరు, నంద్యాల, ఆళ్లగడ్డ ప్రాంతాల్లో ప్లాట్లు వేశారు కానీ అక్కడ రోడ్లు లేవని వాటిని కొని ప్రజలు మోసపోతున్నారని ప్రజలు అలోచించి ప్లాట్లు కొనుగోలు చేయాలని సూచించారు.

# శ్రీగిరిలో 27 నుండి.. ఉగాది మహోత్సవాలు





**శ్రీశైలంప్రాజెక్టు, మార్చి25, ప్రభాతవార్త**

శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో ఈ నెల 27వ తేది నుండి 31వ తేది వరకు ఉగాది మహోత్సవాలు ప్రారంభం కానున్నట్లు శ్రీశైలందేవస్థానం ఈఓ యం.శ్రీనివాసారవు తెలిపారు. ఈ ఉత్సవాలు ఐదు రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని ఉగాది ఉత్సవాలకు కర్ణాటక, పలు ప్రాంతాల నుండి మరియు మహారాష్ట్రలోని కొన్ని ప్రాంతాల నుండి అధిక సంఖ్యాలో భక్తులు క్షేత్రాన్ని సందర్శించడం జరుగుతుందని అన్నారు. భక్తుల సౌకర్యార్థం వివిధ ఏర్పాట్లు చేయడం జరుగుతుందని వివరించారు.

27వ తేది భృంగివాహనసేవ - మహాలక్ష్మి అలంకారం

28వ తేది కైలాసవాహనసేవ -మహాదుర్గ అలంకారం

29వ తేది ప్రభోత్సవం, నందివాహనసేవ -మహాసరస్వతి అలంకారం

విరాచార విన్యాసాలు, అగ్నిగుండప్రవేశం

30వ తేది ఉగాది పర్వదినం, ఉదయం -శ్రీరమావాణిసేవిత రాజరాజేశ్వరి అలంకారం

పంచాంగ శ్రవణం రథోత్సవం

31వ తేది పూర్ణాహుతి, అశ్వవాహనసేవ -శ్రీభ్రమరాంబాదేవి నిజాలంకరణ(ఆలయ ఉత్సవం)

భక్తులకు సేదతీరేందుకు చలువపందిళ్లు:-భక్తులు సేదతీరేందుకు వీలుగా టోల్‌గేట్ వద్ద గల బసవవనం, శివదీక్ష శిబిరాలు, ఆలయ దక్షణమాడవీధిలో, శివాజివనం, మల్లమ్మకన్నీరు మొదలైన చోట్ల ఈ చలువపందిళ్లు వేయబడ్డాయి.

**విద్యుద్దికరణ:** కాలిబాటలో నడిచి వచ్చే ప్రాంతాల్లో నాగులూటి, పెద్దచేరువు, కైలాసద్వారం, భక్తుల చలువపందిళ్లు వద్ద ఆరుబయలు ప్రదేశాలలో తాత్కలిక విధ్యుద్దికరణ, జనరేటర్లను ఏర్పాటు చేయడం జరిగింది.

**మంచినీటి సరఫరా:** ఉగాది మహోత్సవాలలో రోజుకు 1కోటి 36లక్షల 20వేల లీటర్ల నీటిని సరఫరా చేయడం జరుగుతోంది. క్షేత్రపరిదిలో పలుచోట్ల గల సుమారు 450 పైగా మంచీనీటి కుళాయిలను భక్తులకు అందుబాటులోకి తేవడం జరిగింది. అదే విధంగా కైలాసద్వారం నుండి బీమునికొలను వరకు తాత్కాలికంగా హెచ్‌డిపి పైప్‌లైన్ వేసి నీటిసరఫరా కల్పించబడింది. కైలాసద్వారం-బీమునికొలను మధ్యమార్గంలో 1000 లీటర్ల సామర్థ్యం గల 6సింటెక్స్ ట్యాంకులను కూడా ఏర్పాటు చేయడం జరిగింది.

**అన్నప్రసాదవితరణ:** భక్తులకు ఆలయ సమీపంలో గల అన్నపూర్ణభవనంలో అన్నప్రసాదాలు అందజేయబడుతున్నాయి. అదే విధంగా కైలాసద్వారం, నాగులూటి, క్షేత్రపరిదిలోని పలుచోట్ల కన్నడ భక్తబృందాల వారు అన్నదానం చేయడం జరుగుతుంది.

**వైధ్యసేవలు:** ఉగాది మహోత్సవాల సందర్భంగా రద్దీకి తగినట్లుగా అవసరమైన ఔషదాలను దేవస్థానం వైద్యశాలలో అందుబాటులో ఉంచడం జరిగింది. అదే విధంగా మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కేంద్రం ద్వారా కూడా భక్తులు వైధ్యసేవలు అందించడం జరుగుతుంది.

**వాహనాల పార్కింగ్:** గణేశ్ సదన్ ఎదురుగాగల సెంట్రల్ పార్కింగ్ వద్ద బస్సులు నిలుపుకునేందుకు పార్కింగ్ సదుపాయాలు కల్పించబడ్డాయి. జిల్లా పరిషత్, హెలిప్యాడ్, దేవస్థానం ఆగమ పాఠశాల తదితర ప్రాంతాల్లో వాహానాలు నిలుపుకోవచ్చు.

**పారిశుధ్యం:** పారిశుధ్య నిర్వహాణకుగాను మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల లాగానే కార్యచరణ ప్రణాళిక రూపోందించి ఆ దిశలో చర్యలు తీసుకోవడం జరిగింది. క్షేత్రపరిదిలో పలుచోట్ల గల శాశ్వతమరుగుదోడ్లను భక్తులు వినియేగించుకునేందుకు వీలుగా అందుబాటులో తీసుకురావడం జరుగుతుంది. పారిశుద్య నిర్వహాణకుగాను క్షేత్రాన్ని 6జోన్లుగా 11 సేక్టార్లుగా, 67 ప్రదేశాలుగా విభజించడం జరిగింది.

**సూచికబోర్డులు:** భక్తులకు సమాచారాన్ని తెలియజేసేందుకు అవసరమైన అన్ని చోట్ల కూడా తెలుగుబాషాతో పాటు కన్నడభాషా, హిందీ, ఆంగ్లబాషలలో కూడా సూచికబోర్డులను ఏర్పాటు చేయబడ్డాయి.

**స్వచ్చందసేవకుల సహకారం:** భక్తులకు సేవలను అందించేందుకు కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాలకు చెందిన స్వచ్చందసేవకుల సహకారాన్ని తీసుకోవడం జరుగుతుంది.

**సాంస్కృతిక కార్యక్రమాలు:** ఉత్సవాలలో భక్తులను అలరించేందుకు దక్షిణమాడవీదిలో గల ఉధ్యానవనం, ఆలయపుష్కరిణీ వద్ద గల భ్రామరీకళావేదిక, యాంపీథియటర్ వద్ద పలు కన్నడ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయబడ్డాయి. అదే విధంగా శ్రీస్వామిఅమ్మవార్ల కైంకర్యంలో భాగ ంగా గ్రామోత్సవంలో పలు జానపద కళారూపాల ప్రదర్శనను ఏర్పాటు చేయడం జరిగింది.

**సమన్వయ సమావేశం:** ఉగాది మహోత్సవాల ఏర్పాట్లకు సంబందించి ఈ నెల 8వ తేదిన విజయపుర (బీజాపూర్) కర్ణాటక, మహారాష్ట్ర భక్తుల బృందాలతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేయబడింది. శ్రీశైల జగద్గురు పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ చెన్నసిద్ధరామ శివాచార్య మహాస్వామి వారు కూడా ఈ సమావేశానికి విచ్చేయడం జరిగింది. అదే విదంగా ఆయా ఏర్పాట్లకు సంబందించిన ప్రసార మాధ్యముల ద్వార ప్రచారం కల్పించడం జరిగింది.



## కలెక్టర్ల సదస్సులో పాల్గొన్న మంత్రి టీజీ భరత్



**కర్నూలు హాస్పిటల్, మార్చి 25, ప్రభాతవార్త:** అమరావతి రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రెండు రోజుల పాటు జరగనున్న మూడవ జిల్లా కలెక్టర్ల సమావేశంలో భాగంగా మొదటిరోజు సమావేశంలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన ఏ జి పి కమతం బాలగుర్రెడ్డి



**ఆళ్లగడ్డ, మార్చి 25, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ సీనియర్, జూనియర్ సివిల్ జడ్జీ కోర్టులకు అసిసె ్టంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా (ఏజిపి) నియమితుడైన కమతం బాలగుర్రెడ్డి మంగళవారం ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ భార్గవ్‌రాం దంపతులను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. శాలువ బోకేలతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ, భార్గవ్‌రాం దంపతులు ఏజిపిగా నియమితుడైన కమతం బాలగుర్రెడ్డికి అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆళ్లగడ్డ ఐదవ అదనపు జిల్లా కోర్టు ఏపీపీ బత్తిని శివప్రసాద్‌రావు, న్యాయవాదులు రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైల మల్లన్న దర్శించుకున్న కర్ణాటక గవర్నర్



**శ్రీశైలంప్రాజెక్టు, మారి ్చ25, ప్రభాతవార్త**

శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంను మంగళవారంనాడు కర్ణాటక గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్ శ్రీశైలం మల్లన్న దర్శనార్థం శ్రీశైలంకు చేరుకున్నారు. ముందుగా వారు ఆలయ రాజగోపురం వద్దకు చేరుకోవడంతో వారికి ఆలయ ఈఓ యం.శ్రీనివాసరావు, అర్చకస్వాములు సాదర స్వాగతం పలికారు. తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయదేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. తదుపరి అమ్మవారి ఆలయ ప్రాకార మండపంలో వేదపండింతులు వేధాశీర్వచనములు వల్లించగా, అర్చకస్వాములు తీర్థప్రసాదములు అందజేసారు. తదుపరి ఆలయ ఈఓ యం.శ్రీనివాసరావు శ్రీస్వామివారి శేషవస్త్రములతో సత్కరించి, లడ్డు ప్రసాదములను అందజేసారు. తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటంతో భహుకరించారు.

## సిఎం సహాయ నిధి బాధితులకు ఒక వరం



**ఆళ్లగడ్డ, మార్చి 25, ప్రభాతవార్త:** సిఎం సహాయ నిధి ఒకవరం లాంటిందని ఎమ్మెల్యే ్య భూమా అఖీల ప్రియ పేర్కొన్నారు. సిఎం సహాయ నిధి కింద మంజూరు చేసిన రూ.7.54 లక్షలు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆళ్లగడ్డ తాలూకలోని 9 మందికి మంగళవారం తమ కార్యాలయంలో ఎమ్మెల్యే భూమా అఖీలప్రియ బాధిత కుటుంబాలకు అందజేశారు. ఆళ్లగడ్డ మండలం కోటకందుకూరు గ్రామానికి చెందిన శుద్దపల్లె సమీరాకు రూ.2 లక్షలు, రుద్రవరం మండలం కోటకొండ గ్రామానికి మేక స్వాతికి రూ.1.25 లక్షలు, చాగలమర్రి మండలం చిన్నవంగలి గ్రామానికి చెందిన కొర్రపాటి నాగన్నకు రూ.53 వేలు ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ చేతులమీదుగా అందించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు గ్రీన్‌మ్యాట్స్ ఏర్పాటు

**నంద్యాల, మార్చి 25, ప్రభాతవార్త**

ప్రస్తుత వేసవిని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ సిగ్నల్ ్స వద్ ్ద వాహనాలు ఆగిన సమయంలో వాహనచోదకులు వడదెబ్బకు గురికాకుండ గ్రీన్‌మ్యాట్స్ నంద్యాల మున్సిపల్ అధికారులు మంగళవారం ఏర్పాటుచేశారు. ఈ మ్యాట్స్ ఏర్పాటు వల్ల ప్రజలు వాహనం ఆగిన చోట ఎండ తగలకపోవడంతో వడదెబ్బబారిన పడకుండ రక్షించుకోవచు ్చ. అలాగే ప్రధాన మైన కూడళ్లలో చలివేం ద్రాలు(చల్లనినీరు) ఏర్పాటుచేసి వేసవిలో దాహార్తిని తీర్చాలని ప్రజలు కోరుతున్నారు.



## రుణాలు పొందిన మహిళలు ఆర్థికాభివృద్ది చెంది.. ఆదర్శంగా నిలవాలి

**– మాజీ ఎంఎల్‌ఏ శిల్పారవిచంద్రకిషోర్‌రెడ్డి**

**నంద్యాల, మార్చి 25, ప్రభాతవార్త ప్రతినిధి**

శిల్పా మహిళా సహకార బ్యాంకు ద్వారా రుణాలను పొందిన మహిళలు ఆర్థికాభివృద్ది చెంది మరికొందరికి ఆదర్శంగా నిలవాలని మాజీ ఎంఎల్‌ఏ శిల్పారవి చంద్రకిషోర్‌రెడ్డి కోరారు. మంగళవారం స్థానిక శిల్పా సేవాసమితి కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై 145 మంది మహిళలు రూ.22.65లక్షలు విలువగల చెక్‌లను వారు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.కృష్ణాపురం సర్పంచ్ కోటిరెడ్డి, బ్యాంకుడైరెక్టర్ పూర్ణిమ, మేనేజర్ హరిలీల, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంఎల్‌ఏ శిల్పారవిచంద్రకిషోర్‌రెడ్డి మాట్లాడుతూ శిల్పాసేవాసమితి ద్వారా అనేక సేవా కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. మహిళలకు ఉచితంగా టైలరింగ్‌లో శిక్షణ, కుట్టుమిషన్ల పంపిణీ, మెహిందీ వంటి వాటిలో శిక్షణ అందిస్తున్నామన్నారు. మహిళలు స్వంత కాళ్లపై, స్వశక్తితో నిలబడి కుటుంబానికి సహకారంగా ఉంటున్నారన్నారు. ఇది తమకు ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలను చేపట్టేందుకు కృషి చేస్తామన్నారు. శిల్పామహిళా సహకార బ్యాంకు కేవలం మహిళలచే నడపబడుతున్న సంస్థ అని ప్రతి మహిళ ఆర్థికంగా అభివృద్ధి సాధించాలన్న లక్ష్యంతో నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. రుణాలు పొందిన మహిళలు రుణాలను తిరిగి సకాలంలో చెల్లించి మరింత మంది మహిళలకు ప్రోత్సాహాన్ని అందించాలని శిల్పారవి చంద్రకిషోర్‌రెడ్డి కోరారు. శిల్పా సేవా సమితి మేనేజర్ లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ధర్మకర్త కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి బుగ్గన

**బేతంచెర్ల, మార్చి25, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎంబాయి గ్రామానికి చెందిన మద్దిలేటిస్వామి ఆలయ మాజీ ధర్మకర్త, సొసైటీ మాజీ డైరెక్టర్ బెలుం కృష్ణారెడ్డి కుటుంబాన్ని మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి మంగళవారం పరామర్శించారు. ఈ నెల 18వ తేదిన కృష్ణారెడ్డి గుండెపోటుతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాద ్రెడ్డి మృతుడి భార్య, కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని ఎలాంటి సమస్య వచ్చినా అండగా ఉంటామని భరోసానిచ్చారు. అలాగే సీతారామాపురం గ్రామానికి చెందిన భూపాల్‌రెడ్డి ఇంటికి వెళ్లి నూతన వధూవరులు తిరుపతిరెడ్డి, హరితారెడ్డిలను ఆశీర్వదించడం జరిగింది. మాజీ మంత్రి వెంట ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారామచంద్రుడు, అధికార ప్రతినిధి పసులూరు మురళీకృష్ణ, మాజీ సింగిల్‌విండో అధ్యక్షులు రుద్రవరం నారాయణ, ఎంపిటిసి కొత్తపల్లి మునీశ్వరరెడ్డి, ఎంబాయి సర్పంచ్ యుగంధర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ప్రసాదరెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ తిరుమలేశ్వం ్రెడ్డి, బుగ్గన కుమార్‌రెడ్డి, జయప్రకాష్‌రెడ్డి, పరమేశ్వరరెడ్డి తదితరులు ఉన్నారు.



## విద్యతో పాటు నైతిక విలువలు నేర్చుకోవాలి : ఎఎస్‌పి యుగంధర్‌బాబు

**నంద్యాల, మార్చి 25, ప్రభాతవార్త**

ప్రతి విద్యార్థి చదువుతో పాటు నైతిక విలువలు నేర్చుకోవాలని జిల్లా ఎఎస్‌పి యుగంధర్‌బాబు సూచించారు. నంద్యాల క్రాంతి నగర్‌లోని శ్రీశాంతినికేతన్ సిబిఎస్ఇ విద్యాసంస్థల నందు మంగళవారం శ్రీశాంతినికేతన్ స్పోర్ట్స్ మానియా 2025 కార్యక్రమం విజయవంతంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంద్యాల జిల్లా ఎఎస్‌పి ఎన్.యుగంధర్‌బాబు, శ్రీశాంతినికేతన్ విద్యాసంస్థల చైర్మన్ సూర్యదేవరసుధాకర్, ప్రిన్సిపాల్ రమ్యరెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యుగంధర్‌బాబు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమాజం సహకారంతో కల్మషం లేని సమాజాన్ని స్థాపించాలని సూచించారు. ఏ విద్యార్ ్థి సెల్‌ఫోన్‌కు బానిసలు కాకూడదని తెలియజేశారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయన్నారు. శాంతినికేతన్ విద్యా సంస్థలు నిర్మించిన చక్కటి క్రీడాప్రాంగణాన్ని వినియోగించుకుని క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. అపజయం విజయానికి తొలిమెట్టుగా భావించి క్రీడల్లో రాణించాలన్నారు. శాంతినికేతన్ విద్యాసంస్థల అధినేత సూర్యదేవరసుధాకర్ మాట్లాడుతూ క్రీడలంటే భౌతికపరమైన ఆనందకరమైన వేడుకలాంటివన్నారు. క్రీడలు ప్రతి విద్యార్థికి సంపూర్ణమైన సమగ్ర అభివృద్ధికి తోడ్పడతాయన్నారు. విద్యతో పాటు క్రీడలను ప్రోత్సహించడమే తమ విద్యాసంస్థల లక్ష్యమన్నారు. ఒక క్రీడాకారుడు జయాపజయాలను సాదరంగా ఆహ్వానించాలన్నారు. విజయానికి పొంగిపోకుండ అపజయాలకు కృంగిపోకుండ స్థితప్రజ్ఞతను చాటాలని సూచించారు. ఒక సారి అపజయానికి గురైతే నిరుత్సాహ పడకుండ రెట్టించిన ఉత్సాహంతో ప్రతి ఒక్కరు కష్టపడితే విజయం వరిస్తుందన్నారు. క్రీడలు మానసిక వికాసాన్ని పెంచడమే కాకుండ ఒత్తిడిని జయించి ఆత్మహత ్యలను నివారిస్తాయని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.






## మద్దిలేటయ్యకు రూ.39.66లక్షల ఆదాయం

**బేతంచెర్ల, మార్చి25, ప్రభాతవార్త:** ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఆవరణంలో అమ్మవారి స్వామివారి హుండీల లెక్కింపులో రూ.39,66,066ల ఆదాయం చేకూరినట్లు దేవాదాయశాఖ ఉపకమిషనర్ మరియు ఆలయ కార్యనిర్వహణాధికారి రామాంజనేయులు తెలిపారు. జనవరి 27వ తేది నుండి భక్తులు స్వామిఅమ్మవార్లకు ఈ మొత్తం నగదును హుండీల రూపంలో సమర్పించినట్లు ఆయన తెలిపారు. అలాగే 47గ్రాముల బంగారం, 1.300కేజిల వెండి వచ్చినట్లు ఆయన తెలియజేశారు. హుండీ లెక్కింపు కారయక్రమంలో దేవాదాయశాఖ అధికారి, భకులు, దేవాలయ సిబ్బంది, బ్యాంకు సిబ ్బంది పాల్గొన్నారు.



## పారని సాగునీరు.. పంటలకు నీరు అందేది ఎలా?



**రుద్రవరం, మార్చి 25, ప్రభాతవార్త**

తెలుగుగంగ ప్రదాన కాలువలో నీరు అంతంతమాత్రంగా ఉంటే నీరు పారి రైతులకు సాగునీరు అందేది ఎలా అని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలపరిధిలోని తెలుగుగంంగ ప్రదాన కాలువ ఆధారంగా వేలాది ఎకరాల్లో రైతులు పంటలు సాగుచేశారు. గంగ ఆధారంగా రైతులు సాగుచేసిన పంటలకు విడతలవారీగా సాగునీరును గంగ అధికారులు అందిస్తున్నారు. అయితే పంటలు వివిధ దశలలో ఉండగా సాగునీరు అందక పంటలు ఎండిపోయే పరిస్థితులు నెలకొంటాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ తరుణంలో తెలుగుగంగ అధికారులు పంటలకు సాగునీరు అందించేందుకు గంగ ప్రదాన కాలువలో అరకొరగా సాగునీటిని విడుదల చేయడంతో కాలువలో అంతంతమాత్రంగా సాగునీరు ప్రవహిస్తున్నది. ప్రధాన కాలువలో ప్రవహిస్తున్న సాగునీరు బ్లాక్‌చానళ్ల ద్వారా పంటలకు పూర్తిస్థాయిలో అందడం లేదు. దీంతో సాగునీరు సక్రమంగా అందకపోవడంతో పంటలు చేతికి అందుతాయో లేదోనని రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా రైతులను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు గంగ ప్రదాన కాలువకు పూర్తిస్థాయిలో సాగునీరును విడుదల చేస్తే పంటలు దక్కించుకుంటామని రైతులు విన్నవిస్తున్నారు.

## కర్ణాటక గవర్నర్ భద్రత ఏర్పాట్లును పరిశీలించిన ఎస్పి

**శ్రీశైలంప్రాజెకు ్ట, మార్చి25, ప్రభాతవార్త**



కర్ణాటక గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్ శ్రీశైల మల్లన్న దర్శనార్ధమై వచ్చిన గవర్నర్ భద్రత ఏర్పాట్లును నంద్యాల జిల్లా ఎస్పి అదిరాజ్‌సింగ్ రాణా ఏర్పాట్లును స్వయనా పరిశీలించారు. అనంతరం అక్కడ విధుల్లో ఉన్న సిబ్బందికి మరియు స్పేషల్ పార్టి పోలీస్ బృందాలకు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా అప్రమత్తంగా ఉండాలని తగు సూచనలు చేసారు. ఈ పరిశీలనలో అడిషనల్ ఎస్పి చంద్రబాబు, శ్రీశైలం సిఐ జి.ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ పోటీలకు ఉర్దూ యూనివర్శిటి విద్యార్థిని



**కర్నూలు విద్య, మార్చి 25, ప్రభాతవార్త:** రాష్ట్ర రాజధాని అమరావతిలో జరిగే రాష్ట్రస్థాయి వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ 2025 పోటీలకు డా.అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్శిటిలో ఎంఎస్సి జువా ్వలజి ద్వితీయ సంవత్సరంకు చెందిన షేక్ తహెరా బేగం ఎంపికయ్యారు. మంగళవారం డా.అబ్దుల్ హక్ ఉర్దూయూనివర్శిటిలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో యూనివర్శిటి ఇంచార్జ్ వైస్ ఛాన్సులర్ ప్రొఫెసర్ పిఎస్ షావలి ఖాన్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి లోకనాథ్ విద్యార్థులను అభినందించి రాజ్యాంగం పుస్తకాన్ని బహుకరించారు. ఈసందర్భంగా ఇంచార్జ్ వైస్ ఛాన్సులర్ ప్రొఫెసర్ పిఎస్ షావలిఖాన్ మాట్లాడుతూ వన్ నేషన్, వన్ ఎలక్షన్ అనే అంశంపై జిల్లాస్థాయిలో నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబరిచి జిల్లా నుండి రాష్ట్రస్థాయికి ఎంపికైన పదిమంది విద్యార్థుల్లో తనస్థానాన్ని సంపాదించడం అభినందనిమన్నారు. రాష్ట్రరాజధాని అమరావతి వేదికగా అసెంబ్లీలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి పార్లమెంట్‌స్థాయి పోటీలకు ఎంపికకావాలని అకాంక్షించారు. రిజిస్ట్రర్ ప్రొఫెసర్ వి లోకనాధ్ మాట్లాడుతూ ఇటీవల నగరంలో జరిగిన జిల్లాస్థాయిలో 150 మంది విద్యార్థుల్లో తమ ప్రతిభను ప్రదర్శించి పైస్థాయి పోటీలకు ఎంపికయ్యేందుకు శిక్షణ ప్రొత్సాహాన్నిఅందించిన అద్యాపకులకు ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారులను అభినందించారు. ఈకార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డా.ఎస్ మహబూబ్ బాషా, ఎన్ఎస్ఎస్ అధికారులు, డా.పాల్ కృపాకర్, డా.ఎస్ఎస్ఎం ఉశేని పాల్గొన్నారు.

## ఫోన్ పే ద్వారా చెల్లింపులు సులభతరం

**రుద్రవరం, మార్చి 25, ప్రభాతవార్త**



పంచాయతీలలో పను ్నలు చెల్లించే ప్రజలకు క్యూఆర్ కోడ్ ఫోన్‌పే ద్వారా పన్నుల చెల్లింపు సులభతరంగా ఉంటుందని పంచాయతీ కార్యదరి ్శ పాములేటి తెలిపారు. మండలపరిధిలోని గ్రామసచివాలయాల్లో పన్నుల చెల్లింపు కొరకు క్యూఆర్‌కోడ్ ఫోన్‌పే యంత్రాలు ప్రభుత్వం ఏర్పాటుచేసింది. మండలంలోని యల్లావత్తుల గ్రామ సచివాలయంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శి పాములేటి మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు సంబంధించిన ఇంటిపన్ను, కొళాయిపన్నులతో పాటు తదితర వాటి నగదుచెల్లింపులు చేపట్టే ్ందుకు ప్రభుత్వం ఫోన్‌పే యంత్రాలను అందజేసిందన్నారు. ఈ ఫోన్‌పే ద్వారా ప్రజలు చెల్లించిన సొము ్మ నేరుగా ప్రభుత్వబ్యాంకు ఖాతాలో జమ అవుతుందన్నారు. దీంతో అటు ప్రజలకు ఇటు పంచాయతీ సిబ్బందికి ఎటు వంటి సమస్యలు తలెత్తవన్నారు. ప్రజలు ఫోన్‌పే ద్వారా చెల్లించేందుకు ముందుకు రావడం లేదు. ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు అవగాహన కల్పిస్తున్నామని కార్యదర్శి తెలిపారు.

## సిల్వర్ జూబ్లి ప్రభుత్వ కళాశాలలో ముగిసిన జాతీయ సదస్సు



**కర్నూలు విద్య, మార్చి 25, ప్రభాతవార్త:** క్లస్టర్ యూనివర్శిటి పరిధిలోని సిల్వర్‌జూబ్లి ప్రభుత్వ కళాశాల ఎకనామిక్స్ డిపార్టుమెంట్ ఆధ్వర ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉద్యోగ అవకాశాల సాధక బాధక అంశాలు అనే అంశం మీద రెండురోజుల జాతీయ సదస్సు ముగింపు సమావేశం జరిగింది. కార్యక్రమానికి కళాశాల అధ్యక్షులు వివి సు బ్రమణ్యంకుమార్ అధ్యక్షత వహించి గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు, ఏవిధంగా అభివృద్ధి చేయాలని అనే విషయానిన తెలియజేస్తు పత్ర సమర్పకులు చాల చక్కగా విషయాన్ని వ్యక్తం చేశారు. సదస్సు సావనీర్ విద్యార్థులకు పరిశోధకులకు, అధ్యాపకులకు ఎంతో ఉపయోగపడు తుందని తెలిపారు. విశిష్ట అతిథిగా క్లస్టర్ యూనివర్శిటి రిజిషా ్టర్ డా.కట్టా వెంకటేశ్వర్లు విచ్చేసి గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధిచెందాలంటే విద్యా అవకాశాలు మెరుగుపరచాలన్నారు. ప్రిన్సిపాల్ డా.ఇందిరా శాంతి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు ఉపాధి అవకాశాలు లేక పట్టణాలకు వలసపోతున్నారన్నారు. విశిష్ట అతిథిగా కర్నూలు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫీసర్ నాగశేఖర్ మాట్లాడుతూ సదస్సు అంశం మీద పరిశోధన చేస్తున్నాను ఈ అంశం గురించి ఎంత సూక్ష్మంగా పరిశోధన చేస్తే అన్ని అంశాలు నాకు తెలుస్తున్నాయి అన్నారు. సదస్సులో పాల్గొన్న అతిథులకు శాలువ మెమోంటోలతో సన్మానం చేశారు. పత్ర సమర్పకులకు సర్టిఫికెట్ల ప్రధానం జరిగింది. సదస్సు సంచాలకులు డా.ఎల్లా కృష్ణ ముగింపు పలుకులతో సమావేశం ముగిసింది. ఈకార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎండుమిర్చి, వాము నెలాఖరువరకు మార్కెట్‌యార్డు తీసుకురావద్దు

**కల్లూరు, మార్చి 25, ప్రభాతవార్త:** కర్నూలు వ్యవసాయ మార్కెట్‌యార్డు నందు ఆర్థిక సంవత ్సరం ముగింపు సందర్భంగా మార్కెట్‌యార్డు నందు ఎండు మిర్చి, వాము వ్యాపారస్థుల అసోసియేషన్ వారు పంట ఉత్పత్తుల లావాదేవిలను జరపలేమని మార్కెట్‌యార్డు సెక్రెటరీ ఆర్ జయలక్ష్మికి విన్నవించారని మారె ్కట్‌యార్డు సె క్రెటరీ తెలిపారు. 26-03-2025 నుండి 01-04-2025 వరకు ఎండు మిర్చి, వాము పంట ఉత్పత్తులు క్రయ విక్రయాలు జరపడం లేనందున రైతులు ఈ విషయం గమనించి తమ పంట ఉత్పత్తులను మార్కెట్‌యార్డుకు తీసుకురావద్దని ఒక ప్రకటలో తెలిపారు.

## ముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందు

**– ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన విజయ్‌ప్రసాద్ యాదవ్**



**మద్దికెర, మార్చి25, ప్రభాతవార్త;** ముస్లీం సోదరులకు పవిత్రమైన రంజాన్ సందర్భంగా శ్రీ సుబ్రహ్మణ్యస్వామి దేవాలయ నిర్వాహకులు విజయ్‌ప్రసాద్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. మంగళవారం మద్దికెర లోని ముస్లీంల ప్రార్థన మందిరాల్లో ముస్లీం సోదరులకు అన్నం ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యంస్వామి దేవాలయ నిర్వాహకులు విజయ్‌ప్రసాద్ ముస్లీం ప్రార్థన మందిరాల్లో మసీదు పెద్దలను. ముస్లీం సోదరులను ఆలింగనం చేసుకుని, హిందూ, ముస్లీంలు భాయ్ భాయ్ అంటూ ముస్లీం సోదరులకు రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెలలో పవిత్రమైన రంజాన్ పండగను ముస్లీం సోదరులు వారి కుటుంబ సభ్యులతో కలిసిమెలిసి సంతోషంగా జరుపుకోవాలన్నారు. రంజాన్ పండగను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధల నడుమ జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ సేవకులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలకు వేతనం రూ.26 వేలకు పెంచాలి

**– సీఐటీయూ జిల్లా అధ్యక్షులు పి.ఎస్.రాధాకృష్ణ**



**ఆదోనిలీగల్, మార్చి25, ప్రభాతవార్త;** అంగన్‌వాడీ కేంద్రాల్లో పనిచేసే అంగన్‌వాడీలకు నెలకు రూ.26 వేల వేతనం పెంచాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు పి.ఎస్.రాధాకృష్ణ, అంగన్‌వాడీ జిల్లా కార్యదర్శి కె.వెంకటమ్మ, ప్రాజెక్టు అధ్యక్షురాలు వరలక్ష్మి, సీఐటీయూ నాయకులు తిప్పన్న, పి.ఎస్.గోపాల్ , రామాంజనే యులు, వీరారెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం స్థానిక రెవెన్యూ భవన్‌లో అంగన్‌వాడీల రూరలల్‌వర్కర్ల సమావేశం సోమక్క అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో 42 రోజులు సమ్మె చేస్తే దీక్షా శిబిరాలు దగ్గరికి ఇప్పటికీ అధికారంలోకి వచ్చిన కూటమి నాయకులు అంగన్‌వాడీలకు న్యాయం చేస్తామని, తగిన వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చారన్నారు. కానీ ఆ హామీని ఇంతవరకు అమలు చేయలేదన్నారు. అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని, గ్రాట్యుటీ అమలు చేయాలని, సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు రూరల్ కమిటీ అధ్యక్షురాలుగా గీత, కార్యదర్శి వరలక్ష్మి, ఉపాధ్యక్షులుగా కరుణ, శాంతి, ధనలక్ష్మి, సహాయ కార్యదర్శులుగా రిజ్వానా, కృష్ణవేణి, లక్ష్మి, కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

## సమిష్టి కృషితో బాల్య వివాహాలను నిర్మూలిద్దాం

**– బ్రహ్మానందాచారి**



**బనగానపల్లె, మార్చి25, ప్రభాతవార్త:** మండలంలోని పలుకూరు గ్రామం మెయిన్ ప్రాథమిక పాఠశాల నందు జేకేఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు జె.ఎస్.ఎస్.బ్రహ్మానందాచారి ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలన, బాలికల విద్య ఆవశ్యకత, వేసవిలో తీసుకోవాల్సి న జాగ్రత్తలు, ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్స వం మంగళవారం ఏర్పాటు చేయడం జరిగింది. ముందుగా సదస్సు ను ఉద్దేశించి బ్రహ్మానందాచారి మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల కలుగు నష్టాలు, బాలికల విద్య వల్ల కలిగే లాభాలు వివరించారు. పాఠశాల హెచ్ఎం మల్లికార్జునరావు మాట్లాడుతూ విద్యార్థులు వేసవిలో తీసుకోవాల్సి న జాగ్రత్తలు వివరించారు. ప్రభుత్వం కల్పించే సదుపాయాలు, విద్య విశిష్ఠతను వివరించారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు విశ్వ భారతి, ఉపాధ్యాయులు మధు, కిషోర్, సురేష్, వెంకటేశ్వర్లు, పుల్లయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## తేనెటీగల పెంపకం లాభదాయకం

**కొత్తపల్లె, మార్చి 25, ప్రభాతవార్త:** తేనెటీగల పెంపకం లాభాలు అందించడంతో పాటు ప్రకృతి మనుగడకు ఎంతో దోహదపడుతుందని నంద్యాల వ్యవసాయపరిశోధన సంస్థ అసోసియేట్ డైరెక్టర్ అఫ్ రీసర్చ్ డా.ఎం జాన్సన్, జిల్లా వ్యవసాయ అధికారి మురళీ కృష్ణ అన్నారు. మంగళవారం వారు గువ్వలకుంట్ల గ్రామపంచాయితీ మజరా గ్రామం అయిన పాలెంచెరువు గూడెంలో మంగళవారం నంద్యాల ప్రాంతీయవ్యవసాయ పరిశోధనసంస్థ నేషనల్ హాని బోర్డు సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే తేనెటీగల పెంపకం శిక్షణ తరగతులను ప్రారంభించారు. శాస్త్ర పద్ధతిలో తేనెటీగల పెంపకం, తేనే తీసే విధానంపై ఏడు రోజులు నిర్వహించే శిక్షణ తరగతులను ఉపయోగించుకొని తేనెటీగల పెంపకంలో రైతులు రాణించాలన్నారు. ఈకార్యక్రమంలో ఏపిడి, ఐటిడిఏ నాయక్, సర్పంచ్ మసమ్మ, జడ్పీటిసి సుధాకర్‌రెడ్డి, శాస్త్రవేత్తలు డా. ఆశోక్‌కుమార్, డా.కె మోహన్, విష్ణువర్ధన్, డా.శివరామకృష్ణ మరియు సిబ్బంది, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## మసీదులో చోరీ



**కొత్తపల్లె, మార్చి 25, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఓ గ్రామంలో సోమవారం అర్ధరాత్రి ఓ మసీదులో గుర్తుతెలియని వ్యక్తులు చోరీ పాల్పడ్డారు. వివరాల్లోకి వెళ్లితే మండల పరిధిలోని కొక్కెరంచ గ్రామంలో మసీదులో సోమవారం రాత్రి గుర్తుతెలియని వ్యకు ్తలు తాళం చెవిని పగలగొట్టి చోరీకి తెగబడ్డారు. రంజాన్ మాసం కావడంతో ముస్లీంలు రాత్రి 10 గంటల వరకు ప్రార్థనలు చేస్తున్నారు. ఆ తరువాత అందరు ఏవరి ఇండ్లకు వారు వెళ్లిపోయారు. తెల్లవారి చూస్తే మసీదులో ఇన్‌వర్టర్‌కి అమర్చిన రూ.13 వేలు విలువచేసే బ్యాటరీ, ఒక గ్యాస్ సిలిండరీని దొంగలించుకెళ్లారని స్థానికులు తెలిపారు. మంగళవారం ఉదయం కొత్తపల్లి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. కాగ మసీదు అవరణలో దుండగుడి పాదముద్రలు ఉన్నాయని తాళం ఒకచోట, బ్యాటరీకి చెందిన వస్తువు ఒకచోట వేసినట్లు పోలీసులు గుర్తించారు.

## గ్రామీణ ప్రజల అభివృద్ధికి సహకరిస్తాం

**– ఆర్‌డిటి సభ్యులకు స్పెయిన్ దేశస్తుల హామీ**



**మంత్రాలయం, మార్చి 25, ప్రభాతవార్త:** మంత్రాలయం మండలంలోని గ్రామీణ ప్రాంత ప్రజల అభివృద్ధికి ఎల్లప్పుడూ సహకరిస్తామని స్పెయిన్ దేశస్తులు ఆంథోని, మరిసా ్లలు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని సూగూరు గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో ఆర్‌డిటి ఆధ్వర్యంలోనూతనంగా నిర్మించిన సంఘంబడి నిర్మాణానికి సుమారు రూ.30 లక్షలు వెచ్చించి సహకరించారు. ప్రస్తుతం సంఘంబడి నిర్మాణం పూర్తయ్యింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు అన్నిరకాల సౌకర్యాలు కల్పిస్తామన్నారు. త్వరలోనే సంఘంబడిని ప్రారంభించి ప్రజలకు అందుమబాటులోకి తీసుకువస్తామన్నారు. అదేవిధంగా గ్రామంలో ఆర్‌డిటి ఆధ ్వర ్యంలో గృహాలు నిర్మించామన్నారు. గ్రామాల్లో ఉన్న నిరుపేదలకు విద్యఎంతో ముఖ్యమన్నారు, కావున తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పకుండా చదివించాలని కోరారు. సమాజంలో అందరితో సమానంగా పోటీపడి జీవించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏటిల్ కృష్ణయ్య, ఉపసర్పంచ్ గోపి, ఈరన్న అధిక సంఖ్యలో సూగూరు, మాధవరం గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గుచూపాలి

**–జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ**



**కొత్తపల్లె, మార్చి 25, ప్రభాతవార్త:** రైతులంతా ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గుచూపాలని జిల్లా వ్యవసాయ అధికారి మురళీ కృష్ణ అన్నారు. మంగళవారం మండలంలోని గువ్వలకుంట్ల గ్రామ పంచాయితీ మజరా గ్రామం అయిన పాలెంచెరువు గూడెంలో గ్రామ సర్పంచ్ మశమ్మ అధ్యక్షతన మండల వ్యవసాయ అధికారి మహేష్ అధ్వర్యంలోపొలం పిలుసో ్తంది కార్య క్రమంలో భాగంగా ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మురళీ కృష్ణ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంతో వాతావరణ కాలుష్యం తగ్గి మానవాళి ఆరోగ్యం ఉంటారన్నారు. ప్రకృతి నుండి తయారుచేసే ఎరువులు, మందులు గురించి వివరించారు. అనంతరం మట్టి కవచంతో విత్తన గుళికలను తయారుచేసే విధానం రైతులకు చూపించి వాటిని పొలాల్లో చల్లారు. ఈకార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ నరేంద్రారెడ్డి, ఆత్మకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు బి ఆంజనేయులు, జడ్పీటిసి సభ్యుడు సోముల సుధాకర్‌రెడ్డి, ఉద్యానశాఖ అధికారి చందన, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతు సేవా సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## ఈనెల 27న మార్కెట్ వేలాలు

**రుద్రవరం, మార్చి 25, ప్రభాతవార్త**

మండలకేంద్రమైన రు ద్రవరంలో ఈనెల 27న సంతమార్కెట్‌వేలాలు నిర్వహిస్తున్నట్లు ఇఓ సుబ్బారావు మంగళవారం తెలిపారు. వారపుసంత, దినమార్కెట్, కబేళాలలకు ఆసక్తి గలవారు పంచాయతీ అధికారులు నిర్ణయించిన డిపాజిట్‌ను చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని ఇఓ తెలిపారు.

## కన్నడ భక్తులకు ఉచిత వైద్య శిబిరం

**బైర్లూటి వైద్యాధికారి పవన్‌కుమార్**



**ఆత్మకూరు, మార్చి25, ప్రభాతవార్త:** శ్రీశైలం పాదయాత్రగా వెళ్లే కన్నడ భక్తాదులకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నట్లు బైర్లూటి వైద్యాధికారి పవన్ కుమార్ అన్నారు. మంగళవారం బైర్లూటి ఆరోగ్య కేంద్రం పరిధిలోని నాగలూటి వీరభద్రాలయం దగ్గర ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీశైలం వెళ్లే భక్తులకు రోజుకు 200 నుంచి 5వేల వరకు ఉచిత సేవలు అందిస్తున్నామన్నారు. ఎస్ఆర్‌బిసి, కరివేన, వెంకటాపురం, నాగలూటి దగ్గర ఏర్పాటు చేసిన వైద్య శిభిరాలను ప్రతి రోజు పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఈ వైద్య శిభిరంలో ఆరోగ్య కార్యకర్త బాస్కర్, విశ్వనాధ్, రవికుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కన్నడ పాదయాత్రీకులకు మజ్జిగ పంపిణి

**: వెంకటాపురంలో ఎల్ఐసి ఆధ్వర్యంలో చలివేంద్రం**

**: ఎల్ఐసి మేనేజర్ పాండురంగ నాయక్**



**ఆత్మకూరు, మార్చి25, ప్రభాతవార్త:** శ్రీశైలం పాదయాత్ర భక్తుల దాహర్తీ తీర్చేందుకు చలి వే ంద్రం, మజ్జిగ ప్యాకెట్లను పంపిణి చేస్తున్నట్లు ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ పాండురంగ నాయక్, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ విశ్వనాథ్‌లు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలోని రాజరాజేశ్వరి మాత ఆలయ ప్రాంగణంలో మజ్జిగ ప్యాకెట్లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రముఖ శైవ క్షేత్రమైన శ్రీశైలానికి పాదయాత్రగా తరలివస్తున్న కన్నడ భక్తులకు ఎల్ఐసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎల్ఐసి ఆత్మకూరు బ్రాంచ్ ఉదో ్యగులు, ఏజెంట్ల సహాకారంతో చేపడుతున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి ఉదో ్యగులు నాగన్న, ఇస్మాయిల్, ట్రెజరర్ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ వర్కర్ల సమస్యలు పరిష్కారించాలి



**నందికొట్కూరు, మార్చి 25, ప్రభాతవార్త:** ఎంతో కాలంగా వేతనాల పెంపుతో పాటు అనేక సమస్యలతో అంగన్వాడీ వర్కర్స్ మరియు హెల్పర్స్ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాటిని వెంటనే పరిష్కారించాలని ఏఐటియూసీ నాయ కులు డిమాండ్ చేశారు. మంగళవారం ఏఐటియూసీ (అనుబంద) ఆధ్వర్యంలో అంగన్వాడీ వర్కర్స్ మరియు హెల్పర్స్ ఐసిడిఎస్ కార్యాలయం వద్ద ధర్నా చేసి సడిపిఓకు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతు అంగన్వాడీ కేంద్రాలకు మెను చార్జీల బిల్లులు చెల్లించాలి, రేషన్ షాపుల నుండి నేరుగా నిత్యావసర వస్తువులు అందజేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ మరియు హెల్పర్స్ అసోసిఏషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.లలితమ్మ, జిల్లా ప్రధాన కార్యయదర్శి చౌడేశ్వరి, మంత్రాలయం ప్రాజెక్టు కన్వీనర్ సుశీల తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతగా వారపు సంత వేలాలు



**పత్తికొండ, మార్చి 25, ప్రభాతవార్త:** పత్తికొండ మేజర్ గ్రామపంచాయితీలో మంగళవారం నిర్వహించిన వారపు సంత వేలాలలో సిసి రంగన్న అనే వ్యక్తి రూ. 1.35 లక్షలకు దక్కించు కున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నరసింహ్ముడు తెలిపారు. వేలం పాటలో దక్కించుకున్న వారు తమకు కేటాయించిన సమయం వరకు నిర్ణయించిన రేట్లకు మాత్రమే వసూలు చేయవలసి ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొలనుభారతిలో ఇద్దరి అర్చకుల మధ్య ఘర్షణ

**కొత్తపల్లె, మార్చి 25, ప్రభాతవార్త:**

కొలనుభారతి ఇద్దరి అర్చకుల మధ్య సోమవారం ఘర్షణ చోటుచేసుకుంది. ఇరువురు ఒకరిపై ఒకరు దాడిచేసుకున్నారు. శివపురం గ్రామానికి చెందిన శ్రీనివాసశర్మ కొలనుభారతి ఆలయ ప్రధాన అర్చకులు, దినసరి వేతనం కూలీ అర్చకులుగా చక్రపాణి శర్మలు పనిచేస్తున్నారు. వీరిద్దరి మధ్య విధుల విషయంలో తరచుగా వివాదాలు వస్తుంటే వాటి గురించి మాట్లాడేందుకు సోమవారం రాత్రి శ్రీనివాసశర్మ తమ కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి చక్రపాణి శర్మ ఇంటికి వెళ్లారు. మాటల మధ్య ఇరువురి మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఒకరిపై ఒకరు దాడిచేసుకున్నారు. ఇరువురు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గత కొన్ని రోజులుగా ఇలా కొలనుభారతి ఆలయ ఆలయ కార్యక్రమాల విషయంలో తరచుగా వివాదాలు జరుగుతున్నా దేవాదాయశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానిక భక్తులు చెబుతున్నారు.

## భగత్‌సింగ్ ఆశయసాధన కోసం పోరాడుదాం

**–పిడిఎస్‌యు రాష్ట్ర అధ ్యక్షులు కె భాస్కర్**



**కర్నూలు విద్య, మార్చి 25, ప్రభాతవార్త:** భగత్‌సింగ్, రాజుగురు, సుఖదేవుల స్ఫూర్తితో శాస్త్రీయ విద్యావిధానం కోసం పోరాడాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యూ) రాష్ట్ర అధ్యక్షులు కె భాస్కర్ పిలుపునిచ్చారు. నగరంలో భగత్‌సింగ్ జీవిత చరిత్రపై సదస్సు నిర్వహించారు. సదస్సుకు జిల్లా ఉపాధ్యక్షుడు రమణ అధ్యక్షత వహించగా ముఖ్యవక్తగా విచ్చేసిన ఏపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఇస్మాయిల్, పిడిఎస్‌యూ రాష్ట్ర అద్యక్షుడు కె భాస్కర్‌లు మాట్లాడుతూ భగత్‌సింగ్, రాజుగురు, సుఖదేవ్‌ల చరిత్ర నేడు పాఠ్యాంశాలలో ముద్రించాలన్నారు. ఆయన చరిత్రను నేడు యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. నవ యువకుడు, ఉరకలెత్తే ఉత్తేజుడు ఢిల్లీ పురవీధుల్లో ఎర్ర కాగితాలను వెదజల్లి బ్రిటిష్ పార్లమెంట్‌లో పొగ బాంబులు విసిరిన ధైర్యశాలి అని కొనియాడారు. భారతదేశంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కుల, మతోన్మాద ఫాసిజానికి వ్యతిరేకంగా జాతీయోద్యమ వీరులైన షహిద్, భగత్‌సింగ్, రాజుగురు, సుఖదేవ్‌ల పోరాటస్ఫూర్తితో నేటి విద్యార్థి యువత పోరాడి కుల మతోన్మాద నుండి దేశాన్ని రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు నగర అధ్యక్షుడు దామోదర్, నాయకులు స్వరూప్, సాయి, రమేష్, విజయ్, కృష్ణ, మురళి, మోహన్, బాబు, విష్ణు మనోజ్ వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## శనగలబసవన్న స్వామివారికి విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు, మార్చి25, ప్రభాతవార్త**

లోక కల్యాణం కొసం దేవస్థానం మంగళవారంనాడు ఆలయ ప్రాంగణంలోని నందీశ్వరస్వామికి (శనగల బసవన్న స్వామివారికి)విశేషార్చనలను నిర్వహించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు త్రయోదశి రోజున దేవస్థానసేవగా(సర్కారిసేవగా)ఈ కైంకర్యం జరిపించబడింది. ప్రదోశకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరిగింది. ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని అన్ని సామాజికవర్గాల ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండింతులు సంకల్పాన్ని చెప్పడం జరిగింది. అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహగణపతి పూజను జరిపించబడింది. ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ మరియు మల్లికగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహించారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించడం జరిగింది. తరువాత నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరిగింది. చివరగా స్వామికి నివేదన సమర్పించబడింది.

## గద్దెరాళ్లలో సంచార చికిత్స కార్యక్రమం



**దేవనకొండ, మార్చి25, ప్రభాతవార్త;** మండలంలోని గద్దెరాళ్ల గ్రామంలో సంచార చికిత్స కార్యక్రమాన్ని సంచార చికిత్స కార్యక్రమ అధికారి డాక్టర్ రఘు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు వడదెబ్బపై అవగాహన కల్పించారు. జింక్ ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. వేసవిలో ప్రజలు తీసుకోవాల్సి న జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. వడదెబ్బకు గురైనప్పుడు చెమట పట్టకపోవడం, శరీర ఉష్ణోగ్రత పెరగడం, వణుకు పుట్టడం, మగత నిద్ర లేదా కలవరింతలు, ఫిట్స్ లేదా పాక్షికంగా అపస్మారకస్థితి, నీరం, తలనొప్పి, వాంతులు, విరేచనాలు, మూత్రం పసుపు వర ్ణంలో ఉంటుందన్నారు. కండరాలు పట్టివేయడం, స్పృహ కోల్పోవడం వంటి లక్షణాలు ఉంటాయన్నారు. వడదెబ్బ తగిలిన వ్యక్తిని త్వరగా నీడ ఉండే ప్రదేశానికి చేర్చాలని, చల్లనటి నీటిలో ముంచిన తడిగుడ్డతో శరీరమంతా తుడవాలన్నారు. చల్లని గాలి తగిలేలా చూసుకోవాలన్నారు. ఉప్పు కలిపిన మజ్జిగ లేదా ఓఆర్ఎస్ ద్రవము తాపించాలన్నారు. ఎండలో బయటకు వెళ్లేవారు ఇంటి పట్టునే ఉడాలని, బయటికి వెళ్లాల్సి వస్తే తలపై టపీ ధరించాలని, చేతి రుమాలు నెత్తికి కట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు కళ్యాణ్, సామాజిక ఆరోగ్య అఆఇకారి గంగాధర్, ఆరోగ్య కార్యకర్త శివమ్మ, ఆశా కార్యకర్త అరుణ, ప్రాజెక్టనిస్ట్ ఖలీల్ ఉన్నారు.

## నవోదయలో మెరిసిన విద్యార్థులు

**– హర్షం వ్యక్తం చేసిన విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాలల యాజమాన్యం**







**దేవనకొండ, మార్చి25, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన దేవనకొండ ఎఫ్ఆర్ ఎలిమెంటరీ స్కూల్‌లో చదువుతున్న ఈడిగ శివకుమార్‌గౌడ్ నవోదయ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించినట్లు కరస్పాండెంట్ పి.రఘునాథ్, ప్రధానోపాధ్యాయులు బి.ఉచ్చీరప్ప తెలిపారు. గత జనవరి నెలలో నవోదయ ప్రవేశ పరీక్షలు రాశాడన్నారు. అలాగే దేవనకొండలోని సరస్వతి విద్యానికేతన్ పాఠశాలలో చదువుతున్న ఎ.హంసిక నవోదయలో ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది. అలాగే ఆస్పరి మండలంలోని సద్గురు పాఠశాలలో చదువుతున్న గొల్ల దీపిక అనే విద్యార్థిని నవోదయలో ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది. విద్యార్థులు నవోదయలో మంచి మార్కులు సాధించడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది.

## చైన్ స్నాచర్ క్యాచ్ చేసిన సిసియస్ పోలీసులు

**రూ 5లక్షలు నగదు, ఒక కత్తి స్వాదీనం – సిసియస్ పోలీసులకు అవార్డులు**





**నంద్యాల, మార్చి 25, ప్రభాతవార్తప్రతినిధి :** జిల్లాలో చైన్ స్నాచర్‌లు చెలరూగిపోతున్న తరుణంలో సిసియస్ పోలీసులు వారి అటకట్టించారు. ఎంతో చాకచక్యంగా చైన్ స్నాచర్ ను క్యాచ్ చేసి అతని వద్ద నుండి రూ 5లక్షల నగదు, ఒక కత్తిని స్వాదీనము చేసుకున్నట్లు ఎయస్‌పి మందా జావలి చెప్పారు. మంగళవారము నిందితుని మీడియా ముందు చూపించారు. దీనితో సిసియస్ పోలీసులకు ఎయస్‌పి మందా జావలి అవార్డులను అందించారు. నంద్యాల జిల్లాలో చైన్ స్నాచర్ అటకట్టించడముతో నంద్యాల జిల్లా సిసియస్ పోలీసులు ముఖ ్యంగా హెడ్ కానిస్టేబుల్ ఇబ్రహీం(మున్నా) చురుకైన పాత్ర పోషించి వారిని పట్టుకున్నాడుతీగలాగితే డొంక కదిలినట్లు ఒక దెబ్బకు రెండు కేసులు రికవరీ చేయడము జరిగింది. ఒక వ్యక్తిరెండు చైన్ స్నాచింగ్‌లు చేయడము జరిగింది. దీనిని చేదించడము సిసియస్ పోలీసుల ప్రతిభను మెచ్చిన ఎయస్‌పి మందా జావలి హెడ్‌కానిస్టేబుల్ ఇబ్రహీంకు అవార్డును ప్రకటించి మంగళవారము సాయంత్రము అందించారు.

## కన్నడ భక్తులకు అన్నదానం

**పాములపాడు (రూరల్), మార్చి 25, ప్రభాతవార్త:**

పాములపాడు మండల కేంద్రంలో శ్రీశివ బ్రహ్మ మల్లిఖార్జునస్వామి ఆశ్రమం నందు శ్రీశైలం వెళ్లే పాదాచారులకు ఉచితంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నిర్వాహకులు ఎంఈ శేషన్నగౌడ్ మాట్లాడుతూ 46 సంవత్సరాలుగా శ్రీశైలం కాలినడకన వెళ్లే భక్తులకు ఆ శ్రమంలో ఉచితంగా అన్నదాన కార్యక్రమం నిర ్వహించడం జరుగుతుందన్నారు. దాతల సహకారంతో ఆశ్రమాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. శివరాత్రి, ఉగాది పర్వదినాల సందర్భంగా కర్నాటక, మహారాష్ట్ర వివిధ రాష్ట్రాల నుండి వచ్చే భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు.

# కవులను కళాకారులను ప్రోత్సహించాలి - మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి

### - త్వరలో అరుణభారతి సాహితీ సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో కళాకారులను ప్రోత్సహిస్తాం



**బనగానపల్లెరూరల్, మార్చి25, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి ఉమామహేశ్వరస్వామి ఆలయం నందు ప్రపంచ నాటక దినోత్సవ వేడుకలు ఘనంగా ముగిశాయి. ఈ మేరకు రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి ఆయన సతీమణి, రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ ఛైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి, బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డిల ఆధ్వర్యంలో ఇండియన్ కల్చరల్ ఆర్ట్ ఆర్గనైజేషన్ అండ్ శ్రీ నటరాజ ఛారిటబుల్ ట్రస్ట్ వారిచే ప్రపంచ నాటక దినోత్సవం సందర్భంగా వనపర్తికి చెందిన డాక్టర్ వంగిపురపు నీరజాదేవి ఆధ్వర్యంలో యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామిఅమ్మవార్లకు నృత్య నీరాజనం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి పాల్గొన్నారు. ముందుగా బీసీ రాజారెడ్డి ఆలయానికి చేరుకోగానే ఆలయ కార్యనిర్వహణాధికారి బి.చంద్రుడు, యాగంటిపల్లె ఉపసర్పంచ్ బండి మౌలీశ్వరరెడ్డి, పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డిలతోపాటు ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో పూలమాలలు, శాలువతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం బీసీ రాజారెడ్డి శ్రీ ఉమామ హేశ్వరస్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణభారతి సాహితీ సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో కవులు, కళాకారు లను ప్రోత్సహించేవారు కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే వారిని ఆదరించేవారు లేకపోవడం చాలా బాధాకరమన్నారు. ముఖ్యంగా పక్కన రాష్ట్రమైన తెలంగాణలో కవులు, కళాకారులకు ఎంతో గౌరవం ఇస్తూ వారికి తగిన ప్రోత్సాహం అందిస్తున్నరన్నారు. చాలా మంది పాశ్చత్య మోజులో పడి మన సంస్కృతి, సంప్రదాయాలను మరిచిపోతున్నరన్నారు. గతంలో ఎంతో మంది కూచిపూడి, భరత నాట్యం, కథాకళి తదితర నాట్య కళాలను నేర్చుకునేవారని ప్రస్తుతం వాటి వైపు దృష్టిసారించేవారు కరువయ్యారన్నారు. నాట్య కళలను ఆదరించి కళాకారులకు తగిన ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. త్వరలోనే అరుణా భారతి సాహితీ సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో కవులు, కళాకారులను ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. కూచిపూడి నాట్య గురువు నీరజాదేవికి బీసీ రాజారెడ్డి మెమొంటోను అందజేసి శాలువతో సత్కరించారు. తదనంతరం ఆలయ ప్రాంగణంలోని నందిమండపంలో బీసీ రాజారెడ్డికి ఆలయ ఈవో చంద్రుడు, బండి మౌలీశ్వరరెడ్డి శేషవస్త్రంతో, శాలువతో సత్కరించి శ్రీ స్వామివారి జ్ఞాపికను అందజేశారు. తదనంతరం ఆలయ అర్చకులు శ్రీ స్వామివారి తీర్థప్రసాదాలను అందజేసి వేద ఆశీర్వచనాలు పలికారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామికవేత్త నాగిరెడ్డి, పాతపాడు సంగు శంకేశ్వరరెడ్డి, మీరాపురం బత్తుల నారాయణరెడ్డి, రామశేఖర్, నడిపి భూషణ్, ఆలయ ప్రధాన అర్చకులు మహేష్‌శర్మ, సత్యనారాయణ శర్మ, లోకనాథ్ శర్మ, దేవేంద్ర శర్మ, రాఘవేంద్ర శర్మ, ఆలయ సిబ్బంది రమేష్‌బాబు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది సంబరాల నిర్వహణకు కోటపాడు గ్రామానికి రామ్‌కో సిమెంట్ రూ.60వేలు వితరణ



**కొలిమిగుండ్ల, మార్చి25, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో ఉగాది సంబరాలు నిర్వహణకు గాను రామ్‌కో సిమెంట్స్ యాజమాన్యం నగదును వితరణ గావించారు. ఈ మేరకు గ్రామస్థులు రామ్‌కో సిమెంట్ యాజమాన్యాన్ని ఆర్థిక సహాయం కోరగా వెంటనే స్పందించిన రామ్‌కో సిమెంట్ యాజమాన్యం రూ.60వేలు చెక్కును గ్రామ పెద్దలకు అందజేశారు. అడిగిన వెంటనే కోటపాడు గ్రామానికి ఆర్థిక సహాయం మంజూరు చేసినందుకు గ్రామ పెద్దలు రామ్‌కో యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటపాడు గ్రామ పెద్దలు శివారెడ్డి, రామ్‌కో ప్రతినిధులు విజయరామరాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాలికలకు స్కాలర్‌షిప్ ఇచ్చిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ చారిటబుల్ ట్రస్ట్



**కల్లూరు. మార్చి 25, ప్రభాతవార్త:** మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వారి ఆధ్వర్యంలో ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న బాలికలకు మలబార్ చారిటబుల్ ట్రస్ట్ సంస్థ వారు కర్ ఉళ్ టౌన్ డివిఆర్ హోటల్‌లో స్కాలర్‌షిప్ డిస్ట్రిబూషన్ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న బాలికలకు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా స్కాలర్‌షిప్ అందజేయడం విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని ఈసందర్భంగా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ చారిటబుల్ ట్రస్ట్ వారిని ఎమ్మెల్యే అభినందించారు. ఈకార్యక్రమంలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూం యాజమాన్యం మరియు ప్రభుత్వ కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎ ఎన్ ఆర్ చికెన్ సెంటర్ల మూసవేతపై ముఖ్యమంత్రిని కలుస్తాం



**ఆళ్లగడ్డ, మార్చి 25, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ పట్టణంలో అర్హత లేని చికెన్ విక్రయిస్తున్నారని ఎ ఎన్ ఆర్ చికెన్ సెంటర్లను అధికారులు మూతవేయించడం చాల బాధకరమని త్వరలోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలుస్తామని ఎ ఎన్ ఆర్ చికెన్‌సెంటర్ యజమానులు ప్రజా సంఘాల నాయకులు తెలిపారు. మంగళవారం ఎఎన్‌ఆర్ చికెన్‌సెంటర్‌పై సమావేశ భవనంలో ప్రజా సంఘాలు, కుల సంఘాలు విప్లవ సంఘాలు రాజకీయ పార్టీ నేతలు, తబ్లిగ్ జమాత్ సభ్యులు పలువురు పుర ప్రముఖులు చర్చా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ బిరువాల బాషా హ్యూమన్ రైట్స్ సంఘం ఖాజీ గౌస్, అఖిల భారత రజక సంఘం నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు రమణ, కాంగ్రెస్ పార్టీ ఆళ్లగడ్డ నియోజకవర్గ ఇంచార్జీ బరగండ్ల ఉశేన్‌బాషాలు మాట్లాడుతూ ఆళ్లగడ్డ పట్టణంలో కొన్ని దశాబ్దాల నుండి నాణ్యమైన, సరసమైన ధరలకు ఎ ఎన్ ఆర్ చికెన్ సెంటర్ వారు కోడి మాంసం విక్రయిస్తున్నారన్నారు. దశాబ్దాల కాలం నుండి ఎప్పుడు ఎక్కడ ఒక చిన్న రిమార్కు లేకుండా వ్యాపారాలు నిర్వహించుకుంటున్నారన్నారు. అలాంటి ఎఎన్‌ఆర్ చికెన్ సెంటర్ నిర్వాహకుల నిర్వహణలో కుళ్లిపోయిన మాంసాన్ని విక్రయిస్తున్నారని విక్రయానికి అనవసరమైన మాంసాన్ని నిల్వ ఉంచుతున్నారని చికెన్ షాపులను అధికారులు మూసివేయడం శోచనీయమన్నారు. త్వరలో ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ, జిల్లా కలెక్టర్, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుల దృష్టికి తీసుకెళ్లి ఆళ్లగడ్డలో వ్యాపారులకు భద్రత కల్పించాలని కోరతామన్నారు.

## రైతులు అప్రమత్తంగా ఉండాలి

**- మండల వ్యవసాయాధికారి రంగనేతాజీ**



**చాగలమర్రి, మార్చి 25, ప్రభాతవార్త :** మొక్కజొన్న, సజ్జ తదితర పంటల మార్పిడి తర్వాత తగు జాగ్రత్తలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయాధికారి రంగనేతాజీ సూచించారు. మండలంలోని చిన్నవంగలి గ్రామంలో మంగళవారం పొలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రంగనేతాజీ మాట్లాడుతూ అకాలవర్షాలకు కురిసే అవకాశమున్నందున కోతపూర్తయి ఆరబోసిన ధాన్యాన్ని టార్పాలిన్ పట్టలతో కప్పి కాపాడుకోవాలని మండల వ్యవసాయాధికారి రంగనేతాజీ సూచించారు. ఇందులో భాగంగా ఆయన మొక్కజొన్న, సజ్జ పంటలలో కోతసమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ప్రభుత్వం కంది రూ.7,550, మినుము రూ. 7,400, శనగ రూ.5,650 కి ంటాలుకు మద్దతు ధరతో కొనుగోలు చేసేందుకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసిందన్నారు. పంటను అమ్మాలనుకున్న రైతులు ఈ పంట నమోదు వివరాలు తీసుకుని రైతు సేవా కేంద్రం నందు కొనుగోలు కొరకు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రంగనేతాజీ కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయసిబ్బంది, రైతులు, తదితరుల పాల్గొన్నారు.

## శాంతిరాం విద్యార్థి ప్రతిభ ..



**పాణ్యం మార్చి 25, ప్రభాతవార్త :** జే ఎన్ టి యు ఏ అంతర కళాశాలల క్రీడా పోటీలలో శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి ప్రతిభ చూపినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం వి సుబ్రహ్మణ్యం తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈనెల 21 నుండి 23 వరకు జే ఎన్ టి యు ఏ కలికిరిలో నిర్వహించిన 12వ అంతర కళాశాల విశ్వవిద్యాలయ క్రీడా పోటీలలో శాంతిరాం రెండవ సంవత్సరం ఈసీఈ విద్యార్థి సందీప్ కుమార్ షటిల్ బ్యాడ్మింటన్ సింగిల్స్ విభాగంలో ద్వితీయ స్థానం సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ఎండి ఎం శివరాం అభినందించారు. ఈ కార్యక్రమానికి ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ మల్లికార్జున రావు, ఫిజికల్ డైరెక్టర్ చంద్రారెడ్డి పాల్గొన్నారు

## నేడు ఎమ్మెల్యే గ్రీవెన్స్

**నందికొట్కూరు,మార్చి 25,ప్రభాతవార్త:** ఈ నెల 26వ తేదీ ఉదయం 10.30కి స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య ఆధ్వర్యంలో గ్రీవెన్స్(ప్రజా ఫిర్యాదుల స్వీకరణ) కార్యక్రమం నిర్వహిస్తున్నట్లుగా అధికారులు తెలిపారు. కావున ప్రజలు తమ సమస్యలను తెలుపుకోవచ్చునని తెలిపారు.

## భూ సమస్యలను త్వరగా పరిష్కరించాలి

**- పత్తికొండ ఆర్డీఓ భరత్‌నాయక్**



**హాలహర్వి, మార్చి25, ప్రభాతవార్త;** భూ సమస్యలను త్వరగా పరిష్కరించాలని పత్తికొండ ఆర్డీఓ భరత్‌నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని కామినహాల్ గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యలు ఏవైనా ఉంటే తమదృష్టికి తీసుకురావాలని రైతులను కోరారు. భూ సమస్యలు ఉంటే గొడవలు చేసుకోకుండా సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు. భూ సమస్యల పరిష్కారం కోసమే రీ సర్వే నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నజ్మాభాను, డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మి, వీఆర్వో మస్తాన్, రైతులు పాల్గొన్నారు.

## పాత పన్నులు చెల్లించండి

**నందికొట్కూరు,మార్చి 25,ప్రభాతవార్త:** పట్టణంలోని ఆస్తి పన్నులు,ఖాళీ స్థలం పన్నులు మరియు కొళాయి పన్నులు ఈ నెల 31 లోపు 50శాతం అపరాధ రుసుమును మినహాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎం.ఎస్.నెం.46ను 25.03.2025న విడుదల చేసిందని కావున పాత బకాయిలు వెంటనే చెల్లించాలని మున్సిపల్ కమీషనర్ ఎస్.బేబి ఓ ప్రకటనలో తెలిపారు.పట్టణ ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి పట్టణాభివృద్ధికి తోడ్పడాలని కమీషనర్ తెలిపారు.

## రుణాలు చెల్లించలేదని ఆస్తులు జప్తు చేయడం భావ్యమా

**- రైతులను దొంగల్లాగా చిత్రీకరిస్తున్న బ్యాంకు అధికారులు**

**- రైతులకు రుణాలు చెల్లించేందుకు గడువు ఇవ్వాలి**

**- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భూపేశ్**



**ఆలూరు రూరల్, మార్చి25, ప్రభాతవార్త:** ఆలూరు మండలంలో బ్యాంకుల్లో రుణాలు పొందిన రైతులు రుణాలు చెల్లించలేదనే కారణంగా బ్యాంకు అధికారులు గ్రామాల్లో హల్‌చల్ చేస్తూ ఆస్తులు జప్తు చేస్తుండడం బాధాకరమని సీపీఐ జిల్లా కార వ్యవర్గ సభ్యులు భూపేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చిన్న సన్నకారు రైతులు ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షిస్తూ ప్రభుత్వాలు ఆయా బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేస్తున్నాయని ఆయన తెలిపారు. ఈ సంవత్సరంలో వర్షాలు సరిగ్గా కురవక పంటలు పండక కనీసం పెట్టుబడులు రాని పరిస్థితుల్లో రైతులు కొట్టుమిట్టాడుతున్నారని ఆయన పేర్కొన్నారు. అయితే ఈ మండలంలోనేకాక చిప్పగిరి మండలం బెల్డోనా సొసైటీ బ్యాంకు అధికారులు రైతులు రుణాలు చెల్లించడంలేదన్న కారణంగా చిప్పగిరి మండలంలోని పలు గ్రామాల్లో హడావుడి చేస్తూ రైతులను భయభ్రాంతులకు గురయ్యేలా వారి ఇళ్లల్లో ఉన్న ట్రాక్టర్లను, మోటర్ సైకిళ్లను, ఫ్రిజ్‌లు, ఎల్‌ఈడీ టీవీలను లాక్కెలుతుండడంతో సమాజ సంస్కృతి కాదన్నారు. ఒకవేళ రైతులు అప్పులు ఉంటే కొద్ది రోజులు గడువు ఇవ్వాలి తప్ప ఇలా ఇళ్ల పై దౌర్జన్యం చేసి నానా హంగామా చేయడం భావ్యంకాదన్నారు. రైతులను చివరకు దొంగల్లాగా చిత్రీకరించేలా బ్యాంకు అధికారులు వ్యవహరించడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా బ్యాంకు అధికారులు దూకుడు తగ్గించుకోని రైతులను గడువు ఇచ్చి రుణాలను వసూళ్లు చేసుకోవాలని లేకపోతే బాధిత రైతులతో కలిసి పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని ఆయన తెలిపారు.

## స్మశానవాటికలో నీటి ట్యాంకును ఏర్పాటుచేసిన సర్పంచ్ అరుణాదేవి



**ఆలూరు రూరల్, మార్చి25, ప్రభాతవార్త:** ఆలూరు పట్టణంలో వీరశైవ లింగాయత్ స్మశానవాటికలో అంతిమయాత్రలకు మరియు చిన్నకర్మ చేయడానికి వచ్చిన వారికి పితృదేవతలను పూజించేందుకు అక్కడికి వచ్చే వారికి మరియు గంగిపూజకు వచ్చిన వారికి అక్కడ నీటి సమస్య ఉందని తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి బెంగుళూరు కిషోర్, ఆలూరు సర్పంచ్ అరుణాదేవి అక్కడ ఉండే బోరుకు మోటర్ బిగించి మిని ట్యాంకును ఏర్పాటుచేసి సమస్యను పరిష్కరించారు. ఈ సమస్యను పరిష్కరించినందుకు వీరశైల లింగాయత్ అధ్యక్షులు హోటల్ వీరభద్రగౌడ్, గజేంద్ర, బసవరాజు గౌడ్ తదితరులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన కమిటీ ఎన్నిక..



**పాణ్యం మార్చి 25, ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా విశ్వహిందూ జిల్లా పరిషత్ జిల్లా అధ్యక్షులు చంద్రమోళీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఆంజనేయస్వామి ఆలయంలో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాణ్యం మండల అధ్యక్షుడిగా తొగర్చేడు గ్రామానికి చెందిన జనార్దన్ రెడ్డికార్యదర్శిగా కౌలూరు గ్రామానికి చెందిన శ్రీనివాసులు లను ఎంపిక చేయడం జరిగిందన్నారు తనాతన హిందూ ధర్మాన్ని ప్రపంచవ్యాప్తంగా అమలు చేయడానికి అందరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు అలాగే పాణ్యం మండల పరిధిలో విశ్వహిందూ పరిషత్ కు 18 గ్రామాలకు సహాయకులుగా పనిచేస్తారు అని అన్నారు ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి కిషోర్ కుమార్ బనగానపల్లి కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి జిల్లా సమారత సేవ ప్రముఖ ఓబుల్ రెడ్డి శంకరయ్య భద్ర సుధీర్ జితేంద్ర బాలకృష్ణ వేణు కృష్ణ శశాంక్ నందప్ప తదితర విశ్వహిందూ పరిషత్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

## మైపర్‌లో ముగిసిన వర్కుషాపు



**కర్నూలు విద్య, మార్చి 25, ప్రభాతవార్త:** కర్నూలు నగరంలోని ఏ క్యాంపు నందు గల మైపర్ ఫార్మసీ కళాశాల యందు మంగళవారం రేసింగ్ క్యాపిటల్ అండ్ మేనేజింగ్ ఫైనాన్స్ ఫర్ స్టార్ట్ అఫ్ ఈ టాపిక్ పైన ఎం సాయినాథ్ గ్లోబల్‌టెల్ బ్రాండ్ వారు ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు స్టార్టప్ అలాగే ఇంటర్న్‌షిప్ గురించి వివిధ విషయాలను తెలియజేశారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.కె మహాలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ డా.కాసర్ల సురేష్ ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా వేలం పాటలు

**: గతం కన్నా తగ్గిన పంచాయతీ ఆదాయం డిఎల్పిఓ నూర్జహాన్**



**హోళగుంద మార్చి 25,ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని స్థానిక పంచాయతీ కార్యాలయంలో మంగళవారం జరిగిన వేలం పాటలు ప్రశాంతంగా జరిగాయని డిఎల్పిఓ నూర్జహాన్ బి, సర్పంచ్ రంగమ్మ ,ఎంపీడీవో విజయ లలిత అన్నారు.ఈ వేలం పాటలకు సర్పంచ్ చలవాది రంగమ్మ డిఎల్పిఓ నూర్జహాన్ అధ్యక్షతన నిర్వహించారు సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం పంచాయతీకి ఆదాయం తగ్గిందన్నారు . వారపు సంత మార్కెట్ ఒక లక్ష 90వేలకు ఈశ్వరప్ప దక్కించుకున్నారు. బస్ స్టాండ్ రెండు లక్షల పదివేల రూపాయలు వెంకటగిరి, కమేళా 71 వేల ఐదు వందల రూపాయలు మల్లికార్జున సృజల స్రవంతి 55వేల రూపాయలు చిన్న పంపాపతి దక్కించుకున్నారన్నారు. అనంతరం డిఎల్పిఓ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పంచాయతీ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని వారు తెలిపారు ప్రస్తుతం ఇంటి పన్ను కొళాయి పన్ను తదితర పన్నులను కాలయాపన చేయకుండా పన్నులు కట్టి పంచాయతీ ఆదాయాన్ని పెంచాలన్నారు పంచాయతీ ఆదాయం పెరిగితే గ్రామంలో నిరు సమస్య డ్రైనేజీ సమస్య పనులు చేపట్టడానికి పైప్ లైన్ లీకేజీ లో పారిశుద్ధ పనులు వీధిలైట్లు తదితర పనులు చేపట్టడానికి అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో పిఓపిఆర్డి చక్రవర్తి పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ సర్పంచ్ పంచాయతీ సిబ్బంది వెంకటేష్ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## దానాపురం హోళగుంద రోడ్డు పనులు చేపట్టండి

**: వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి**



**హోళగుంద మార్చి 25,ప్రభాతవార్త:** దానపురం హుళగుంద రోడ్డు తను చేపట్టాలని వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి అన్నారు ఈ సందర్భంగా మంగళవారం వారు మాట్లాడుతూ హోళగుంద నుండి ధనాపురం వరకు గతంలో నిర్ణయించిన డబుల్ రోడ్డు 25.5 కిలోమీటర్ల రోడ్డును యధావిదంగా కొనసాగించవలసిందిగా మరియు టెండర్లు పిలిచి రోడ్డును పూర్తి చేసి హుళగుంద మండలంలోని దాదాపు 15 గ్రామాల ప్రజలకు రోడ్డు సమస్య లేకుండా చేయాలని అధికారులకు కోరారు నిత్యము హోళగుంద ఆదోని రాకపోకలు తీవ్ర ఇబ్బందికరంగా ఉందని 15 గ్రామ ప్రజలను దృష్టిలో ఉంచుకొని రోడ్డు పనులను త్వరగతిన ప్రారంభించాలని ప్రభుత్వ అధికారులను కోరారు

## విద్యతోనేజీవితం వికసిస్తుంది.

**: సమగ్ర శిక్ష అసిస్టెంట్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు**

**హోళగుంద మార్చి 25,ప్రభాతవార్త:** విద్యతోనే జీవితం వికసిస్తుందని కర్నూల్ సమగ్ర శిక్ష అసిస్టెంట్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు విద్యార్థిని విద్యార్థులకు సూచించారు . మంగళవారం స్థానిక అంబేద్కర్ ఎస్ హెచ్ జి, వరలక్ష్మి ఎస్ హెచ్ జి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సీజనల్ హాస్టల్స్ ను ఆకస్మికంగా పరిశీలించారు. సంతృప్తి వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీకు ప్రభుత్వం ఏ ఒక్క విద్యార్థి విద్య మధ్యలో ఆగిపోకూడదని సదుద్దేశంతో అన్ని సౌకర్యాలు కల్పిస్తుంది, ప్రతి ఒక్కరు అవకాశాలను అందిపుచ్చుకొని ముందుకెళ్లాలన్నారు. ఇక్కడ అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి నాణ్యమైన భోజనాలతోపాటు డీఎడ్ బీఎడ్ ఉపాధ్యాయులచే విద్యను అందిస్తున్నారు అన్నారు. మంచిగా చదివి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థి పై ఉందని గుర్తు చేశారు విద్యార్థిని విద్యార్థులకు ఏ లోటు రాకుండా చూసుకోవాలని నిర్వాహకులకు సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష సీఎమ్ఓ. శివశంకర్, ఉషోదయ గ్రామీణ అభివృద్ధి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సిహెచ్ నాగరాజు సి ఆర్ ఎం టి లు తుకారం, రేణుక అటెండర్ మల్లయ్య సీజనల్ హాస్టల్ ఉపాధ్యాయులు దుర్గయ్య, సోహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## అంధకారంలో ఉన్న 4 వ వార్డులోని సమస్యలను పరిష్కరించండి..

**: డి ఎల్ పి ఓ కు వినతి పత్రం ఇచ్చిన 4వ వార్డు యువకులు..**

**హోళగుంద మార్చి 25,ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని అంధకారంలో ఉన్న 4 వార్డులో సమస్యలు ఎక్కడికక్కడ తిష్ట వేసుకుని ఉన్నాయి అని, 4 వ వార్డులో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెదేపా మైనారిటీ సీనియర్ నాయకులు అబ్దుల్ సుబాన్,4 వ వార్డు యువకులు ,తాహేర్,అబూబక్కర్,జాకీర్,మజీద్ తదితరులు డి ఎల్ పి ఓ నూర్జహాన్ కు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 4 వ వార్డులోని వీధుల్లో వీధి దీపాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దాదాపు 30 కుటుంబాలు పది సంవత్సరాల క్రితం ఇల్లు నిర్మించుకొని నివసిస్తున్నారని అన్నారు. అధికారులు గత సంవత్సరం స్తంభాలు ఏర్పాటు చేశారు కానీ, ఆ స్తంభాలకు విద్యుత్ కేబుల్ కానీ, వీధి దీపాలు కానీ ఏర్పాటు చేయలేదని అన్నారు. దీనివల్ల రాత్రి సమయంలో వీధులు అంధాకారంగా మారుతున్నాయి అని అన్నారు.సమస్యను అధికారుల దృష్టికి పలుమార్లు విన్నవించిన పట్టించుకోవడంలేదని, ఇప్పటికైనా నాలుగో వార్డు వీధుల్లో వీధి దీపాలు అమర్చాలని డి ఎల్ పి ఓ కు విన్నవించారు. డి ఎల్ పి ఓ నూర్జహాన్ స్పందిస్తూ వెంటనే వీధి దీపాలు ఏర్పాటు చేయాలని సర్పంచ్, పంచాయతీ సెక్రటరీలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో 4 వ వార్డు యువకులు పాల్గొన్నారు.

## రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు పాటించాలి

**- ఏఓ హేమసుందర్‌రెడ్డి**



**గడివేముల, మార్చి25, ప్రభాతవార్త;** రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు పాటించాలని ఏఓ హేమసుందర్‌రెడ్డి సూచించారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని ఒండుట్ల, పైబోగుల గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ ప్రభుత్వం రైతుసేవా కేంద్రాలను కొనుగోలు కేంద్రాలుగా గుర్తించడం జరిగిందన్నారు. ప్రతిఒక్క రైతుకు వివిధ పంటల పైన కనీస మద్దతు ధరల గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. పప్పుశనగ క్వింటాల్ రూ.5400, కందులు రూ.7550, మినుములు రూ.7440గా ప్రభుత్వం మద్దతు ధరను ప్రకటించిందన్నారు. రైతులు రైతుసేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించి సీఎం యాప్‌లో కొనుగోలు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు ఉపయోగాలైన పంటలబీమా, మద్దతు ధర, ధాన్యం కొనుగోలు, యాంత్రీకరణ, ఎరువుల సబ్సిడీ, పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ వంటి పథకాలు వర్తిస్తాయన్నారు. అర్హులైన ప్రతిరైతు రైతు విశిష్ట గుర్తింపు సంఖ్యను నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## రెండవరోజు అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ



**పాములపాడు (రూరల్), మార్చి 25, ప్రభాతవార్త:** మండలంలోని తుమ్మలూరు గ్రామంలో జడ్పీహెచ్ హైస్కూల్ నందు అంగన్‌వాడీ టీచర్లకు పోషణ బి పడాయ్ కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ టీచర్లకు సూపర్‌వైజర్లు వెంకటేశ్వరమ్మ, లలితా ప్రభావతి రెండవ రోజు శిక్షణ ఇచ్చారు. పోషణ 2.ఓ మరియు సాక్ష్యం అంగన్‌వాడీ పోషణలో అవిష్కరణలు, పోషణ ట్రాక్టర్ ఫీడింగ్ పద్దతులు, శ్యామ్ మరియు మ్యామ్ నిర్వహణ, సూక్ష్మపోషక లోపాలు మొదలైన పోషకాహారంపై అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ ఇచ్చారు. ఈకార్యక్రమంలో పాములపాడు సెక్టార్ మరియు వేంపెంట సెక్టార్ టీచర్లు పాల్గొన్నారు.

## బార్ అసోషియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక



**కోవెలకుంట్ల, మార్చి 25ప్రభాతవార్త :** కోవెలకుంట్ల బార్ అసోషియేషన్‌కు నూతన కార్యవర్గ ఎన్నికల ఎకగ్రీవముగా జరిగింది. 2025-2026 మార్చి వరకు నూతన బాడీ ఉంటుంది ఇందులో అద్యక్షులుగా యం.ఓబులేసు, ఉపాద్యాక్షలుగా దారాశేఖరు ప్రదాన కార్యదరి ్శకె.రమేష్ ఉపకార్యదర్శిగా వి.సుదాకరు, కోశాదికారిగా యం.చంద్రుడును ఏకగ్రీవముగా ఎన్నుకున్నారు.

## సిపిఎం కాలనీలో మినీ వాటర్ ట్యాంక్ నిర్మించాలి



**ఆలూరు,మార్చి 25,ప్రభాతవార్త:** మేజర్ పంచాయితీ అయిన ఆలూరులో నెలకొన్న నీటి సమస్య పరిష్కారంలో భాగంగా సిపిఎం కాలనీలో అదనంగా మిని వాటర్ ట్యాంకక్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని సిపిఎం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.మంగళవారం స్తానిక పార్టీ కార్యాలయం నుండి ర్యాలీ చేసి పంచాయితీ కార్యాలయం వద్ద ధర్నా చేశారు.అనంతరం నాయకులు పి.హానుమంతు, కె.నారాయణస్వామి, మాట్లాడుతు మేజర్ పంచాయితీలో అనేక సమస్యలు నెలకొన్నాయని వాటిని వెంటనే పరిష్కారించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం మేజర్ పంచాయితీ కార్యదర్శికి, మండల విధ్యుత్ ఏఈ లకు వినతి పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు విటల్,నరసింహ్ములు, ఈరన్న, నాగరాజు, వీరేష్, గోవర్ధన్, షేరునప్‌బీ, రాధా, స్వాతి తదితరులు పాల్గోన్నారు.

# వెల్దుర్తిలో ముస్లింసోదరులకు ఎస్సై ఇఫ్తార్ విందు ఏర్పాటు

**- వెల్దుర్తి ఎస్సై అశోక్‌ను శాలువ,పూలమాలతో సత్కరించిన ముస్లిం సోదరులు**
**- ముస్లిం సోదరులతో కలిసి సహాంపక్తి భోజనం చేసిన ఎస్సై,పోలీస్‌సిబ్బంది..**





**వెల్దుర్తి,మార్చి25,ప్రభాతవార్త**
వెల్దుర్తి పట్టణంలోని ముస్లిం సోదరులకు మంగళవారం రాత్రి జామీయామస్‌జిద్‌లో వెల్దుర్తి ఎస్సై అశోక్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటుచేశారు. రంజాన్ పవిత్రమాసంను పురస్కరించుకొని ఇఫ్తార్ ప్రార్ధనల అనంతరం వెల్దుర్తి ఎస్సై జి.అశోక్ ,పోలీస్ సిబ్బందితో కలిసి మస్‌జిద్‌లోకి వచ్చి ముస్ల్లిం సోదరులను మర్యాద పూర్వకంగా కలిశారు. ఉపవాసదీక్షలు పూనిన ముస్లిం సోదరులకు ఎస్సై స్వయంగా ఆహారాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా పలువురు ముస్ల్లిం సోదరులు, గురువులతో కలిసి ఎస్సై ను శాలువ, పూలమాలతో సత్కరించారు. అందరు బాగుండాలని మస్‌జిద్ గురువు దువా చేసి ఎస్సై, పోలీస్‌సిబ్బంది కుటుంబసభ్యులతో కలిసి సుఖసంతోషాలతో జీవనం సాగించాలని ఆ అల్లాహ్ దీవెనలతో ఉన్నతస్థాయికి ఎదగాలని కోరారు. ముస్లిం సోదరులు పవిత్ర రంజాన్ మాసంలో ఉండే ఉపవాసదీక్షలతో మంచి చెడుల గురించి మానవుని దైనందిన జీవితంలో ఎలా మసలుకోవాలో గురువులు అనునిత్యం ప్రార్ధనలో ఉపదేశించడం మంచి తరుణమని ఎస్సై అన్నారు. పరమతసహనం కలిగి ఉండి కులమతాలకు అతీతంగా నేడు మనమంతా కలిసి మెలిసి వేడుకలు జరుపుకుంటున్నామన్నారు. అందరు ఇలాగే సోదరభావంతో ఉండాలని ఎస్సై అశోక్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గురువులు, జామీయా మస్‌జిద్ కమిటీ పెద్దలు, ముస్లిం పెద్దలు, యువకులు, హెడ్‌కానిస్టేబుల్స్, పోలీస్‌సిబ్బంది, హోంగార్డులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మో.. ఎండలు బాబోయ్..!

**: జిల్లాలో 42 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు**
**: బాణుడి ప్రతాపానికి నిర్మానుషం అవుతున్న రోడ్లు**



**నంద్యాల, మార్చి 25,ప్రభాతవార్తప్రతినిది**
వేసవి కాలంలో అరంభంలోనే బాణుడి ప్రతాపం తీవ్ర రూపం దాల్చడం జిల్లాలో ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలు దాటాయి. గడత మూడు రోజుల నుండి నంద్యాల జిల్లా వ్యాప్తంగా సూర్య భగవాడి ప్రతాపంనకు రోడ్డు మొత ్తం నిర్మానుషం అవుతున్నాయి. ఉదయం 9గంటల నుండే భగ భగమంటుండం రోడ్లమీద మనుషులు తిరగాలంటే భయ పడుతున్నారు. ముఖ్యంగా నంద్యాల, గోస్పాడు, కోవెలకుంట్ల బనగానపల్లె, అళ్లగడ్డ, పాణ్యం, ఇలా మొత్తం జిల్లా వ్యాప్తంగా ఉదయం



9గంటనుండే మనుషులు రోడ్డు మీద కనిపించడం లేదు. ఒక వేళ అత్యవసర పనులంటే తల మీద కట్ చీప్, చివరకు వారి వద్ద ఉన్న పుస్తకాలను ముఖానికి అడ్డుపెట్టుకుని వెళ్లుతున్నారు. ఈఎండల వేడికి శీతల పాణీయాలకు అదిక గిరాకి పెరిగింది, మార్చి నెలలోనే ఇలా ఎండలు ఉంటే ఏప్రిల్, మే మాసాల్లో ఎలా ఉంటాయోనని జనం భయ పడుతున్నారు. గతంలో ప్రదాన నగరాల్లో ప్రదాన కూడళ్ల వద్ద అలాగే ట్రాపిక్ సిగ్నల్స్ వద్ద చల్లని నీడకు ప్రభుత్వమే ఏర్పాట్లు చేసేది కాని ఈ ఏడాదికి చలువ పందిరులు కనుచూపు మేరలో కనిపించడంతో భయ పడుతున్నారు. ఇప్పటికైన జిల్లా యంత్రాంగము స్పందించి ప్రదాన కూడళ్లవద్ద ట్రాపిక్ సిగ్నిల్స్ వద్ద చలువ పందిరులు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## నాలా చట్టాన్ని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

**- ఆదోని సబ్‌కలెక్టర్ మౌర్యభరద్వాజ్**



**మంత్రాలయం,మార్చి 25,ప్రభాతవార్త:**
మంత్రాలయం మండలంలోని రియల్‌ఎస్టేట్ వ్యాపారులు,రైతులు నాలా చట్టాన్ని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని ఆదోని సబ్‌కలెక్టర్ మౌర్యభరద్వాజ్ అన్నారు. మంగళవారం మంత్రాలయం పట్టణానికి చెందిన రైతు కె.శివప్ప అనేరైతు స.నం 284లో తనకున్న 2.00 ఎకరముల వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చాలని ప్రభుత్వానికి విన్నవించారు. రైతు విన్నపం మేరకు సబ్‌కలెక్టర్ రైతు భూమిని పరిశీలించారు. భూమి పరిస్థితిని మండల సర్వేయర్ అశోక్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రభుత్వానికి చలానా కట్టాలన్నారు. నాలా చట్టాన్ని అమలు చేస్తేనే వ్యవసాయేతర భూములుగా మారుస్తామని సబ్‌కలెక్టర్ తెలియజేశారు. ఎవరైనా ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే వారిపై శాఖాపరమైప చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వీరివెంట డిటి గురురాజారావు, ఏఎస్‌ఓ నాగభూషణం తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి...



**దేవనకొండ, మార్చి25, ప్రభాతవార్త;**
రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతిచెందిన సంఘటన మంగళవారం మండలంలోని కె.వెంకటాపురం గ్రామంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. దేవనకొండ మండలంలోని కె.వెంకటాపురం గ్రామానికి చెందిన బి.గోకారి(35) అనే వ్యక్తి ఈనెల 22వ తేదీన సొంత పనుల నిమిత్తం నాగలాపురంకు బైకుపై వెళ్లి తిరిగి స్వగ్రామానికి వస్తుండగా రాత్రి 10 గంటల సమయంలో నాగలాపురం గ్రామ సమీపంలో మోటార్‌సైకిల్ అదుపు తప్పింది. ఈ ప్రమాదంలో గోకారికి తీవ్ర గాయాలయ్యాయి. ఆ మార్గంలో వెళ్లే వారు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్సల నుంచి కోలుకోలేక మంగళవారం మృతిచెందినట్లు బంధువులు తెలిపారు. ఈ మేరకు నాగలాపురం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు.

## మహిళ శవానికి పోలీసుల అంత్య క్రియలు



**మంత్రాలయం,మార్చి 25,ప్రభాతవార్త:**
మంత్రాలయం మండలం మాధవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని తుంగభద్ర గ్రామంలో ఓగుర్తు తెలి మహిళ మృతిచెందింది. సమాచారం తెలుసుకున్న మాధవరం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. మాధవరం హెడ్ కానిస్టేబుల్ వీరేష్ తెలిపిన వివరాల మేరకు ఈ మహిళ గతకొద్ది రోజులుగా తుంగభద్ర రేల్వేస్టేషన్‌లో భిక్షాటన చేసేదిగా గుర్తించారు. మహిళ అంధురాళిగా కూడా ఉన్నట్లు తెలుసుకున్నారు. ఎండవేడిమి తాళలేక మహిళ మృతి చెందినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మృతిచెందినమహిళకు చెందిన వ్యక్తులు ఎవరూ రాకపోవడంతో మాధవరం పోలీసులు విఆర్‌ఓ ఆధ్వర్యంలో పంచనామా నిర్వహించి అంత్యక్రియలు నిర్వహించారు. మాధవరం పోలీసులు సొంతంగా అంత్యక్రియలు నిర్వహించారు. అనాథ మహళ శవానికి పోలీసులు అంత్యక్రయిలు నిర్వహించడంతో గ్రామస్తులు పోలీసులపై హర ్షం వ్యక్తం చేశారు. విఆర్‌ఓ పుష్పలత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## జామియా మసీదు ఇఫ్తార్ విందులో మాజీ ఎంఎల్ఏ శిల్పారవి

**నంద్యాల, మార్చి 25, ప్రభాతవార్త ప్రతినిధి**
పవిత్రరంజాన్ మాసంలో నంద్యాల పట్టణం గాంధీచౌక్‌లోని జామియా(జుమ్మా)మసీదునందు మంగళవారం ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో మాజీ ఎంఎల్‌ఏ శిల్పారవిచంద్రకిషోర్‌రెడ్డి పాల్గొన్నారు. అలాగే రంజాన్ పవిత్ర ప్రార్ధనలో పాల్గొని అల్లా కృప వల్ల అందరు సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సమ్మద్, అరిఫ్‌నాయక్, కలాం, వైకాపా నంద్యాల జిల్లా మేధావుల సంఘం నాయకుడు రసూల్‌ఆజాద్, వైకాపా నాయకులు దేవనగర్‌బాషా, దండే సుధాకర్, జాకీర్‌హుసేన్, గన్నీకరీం, ఎంఎల్‌సి ఇసాక్‌బాష కుమారుడు ఫిరోజ్‌దాదా, నజీర్, తదితరులు పాల్గొన్నారు.



# క్రీడలతో పాటు చదువులోను రాణించి ఉన్నత స్ధానాలు అధిరోహించాలి




**కర్నూలు హాస్పిటల్, మార్చి 25, ప్రభాతవార్త:**
కర్నూలు జిల్లా క్రీడాకారులు క్రీడలతో పాటు చదువులోని రాణించి భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆర్ఐవో గురువయ్యశెట్టి అన్నారు. మంగళవారం జాతీయస్థాయి సర్టిఫికెట్స్ ప్రధానోత్సవం కార్యక్రమంలో జాతీయస్థాయికి వెళ్లిన అండర్–19 క్రీడాకారులను సన్మానించి సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. కార్య క్రమానికి అధ్యక్షత వహించిన డిఈఓ పరమేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ కర్నూలు జిల్లా చరిత్రలో 51 మంది జాతీయస్థాయి క్రీడల్లో పాల్గొనడం గర్వించదగ్గ విషయమని మరియు అభినందించదగ్గ విషయమన్నారు. ఈకార్యక్రమంలో ఎస్‌జిఎఫ్ అండర్ –19 ఉపాధ్యక్షులైన టౌన్ కళాశాల ప్రిన్సిపాల్, కెవిఆర్ కళాశాల ప్రిన్సిపాల్ సుంకన్న, లాలప్ప మాట్లాడుతూ తమ కళాశాలలో చదివే విద్యార్థులకు క్రీడల్లో పాల్గొంటే అన్నివిధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్‌జిఎఫ్ అండర్–19 కార్యదర్శి డా.సి హర్షవర్ధన్ మరియు డా.నసప్ప, భాస్కర్‌రెడ్డి, రణదేవ్, రాఘవేంద్ర, సుబ్రమణ్యం మాధవరావు, కర్ణ, క్రీడాకారుల తల్లిదండ్రులు పాల్గొనడం అభినందనీమని హర్షవర్ధన్ పేర్కొన్నారు. సర్టిఫికెట్స్ తీసుకున్నవారిలో వినోద్‌కుమార్, పరశురాముడు, అల్లూరు మహేష్‌కుమార్, సాయి ప్రియ, ఎస్ మహలక్ష్మి, వి శ్రీకాంత్, కృష్ణప్రియ, కె నవ్య శ్రీ, సి వెంకట వసంత్, ఎం యుగంధర్, పికబి వర్షిత, బి వెన్నెల, డి ధీరజ్ కుమార్, డి విజయలక్ష్మీ, టి వేణు, కె బద్రినాధ్, డి అరవింద్, సుగంధినిరెడ్డి, బి లోకేష్, జి సుమన్, ఎస్ వినయ్, ఎం ఎలిషా, ఎం జ్యోతి, కె మనోజ్, కె మణిష్, అశ్విన్‌కుమార్, షేక్ సామ్య తంజామ్, పి సతీష్, బి నవీన్, ఎం పుష్పాంజలి, ఎస్ జయకుమారి, జి అశ్విత, హెచ్ శిరిష సర్టిఫికెట్స్ అందుకున్నారు.

## రీభూసర్వే పనులు పకడ్బందీగా చేపట్టాలి

**- రైతులకు సమస్యలు తలెత్తితే సర్వేయర్లదే బాధ్యత**
**- తహశీల్దార్ గీతా ప్రియదర్శిని**



**పెద్దకడుబూరు,మార్చి 25,ప్రభాతవార్త**
మండల పరిధిలో నౌలేకల్ గ్రామంలో చేపడుతున్న రీభూసర్వే పనులు చివరిదశకు చేరుకోవడంతో మంగళవారం మండల తహశీల్దార్ గీతా ప్రియదర్శిని ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. సచివాలయంలో సర్వేయర్లు, విఆర్‌ఓలకు పలుసూచనలు చేశారు. రీభూసర్వే పనులకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో చేపట్టిన రీ భూసర్వే పనులు దాదాపు ముగింపు దశకు వచ్చాయని సర్వే పనులు పూర్తి చేసి రైతులకు వారి వారి భూములకు సంబంధించి హద్దులను పకడ్బందీగా చేపట్టాలన్నారు. క్షేత్రస్థాయిలో భూమికి సంబంధించిన వివరాలు ఆన్‌లైన్‌లో పొందుపరచాలని రైతుకు భూమి ఎంత ఉంటే అంతే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. మరీ ముఖ్యంగా రైతులకు గట్లు దగ్గర సమస్యలు తలెత్తకుండ చూసుకోవాలన్నారు. భవిష్యత్తులో సమస్యలు రాకుండ ఈ భూసర్వేలోనే ఒకట్రెండుసార్లు తమ భూమికి సంబంధించిన వివరాలను సరిచూసుకోవాలన్నారు. రైతులకు ఏవైన సమస్యలు తలెత్తితే సర్వేయర్లు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విఆర్‌ఓలు ఆదెన్న, మాదన్న, టిడిపి నాయకులు నరసింహులు, మానప్ప, నాగేష్, వీరేష్, అయ్యప్ప, పెద్ద అంజినయ్య, హుసేని, బసప్ప, నరసయ్య, నరసింహారెడ్డి, చంద్రయ్య, రాజు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మినుము, కంది పంటల ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు

**: శ్రీపతిరావుపేట, పిన్నాపురంలో పొలం పిలుస్తోంది**
**జిల్లా వ్యవసాయ అధికారి మురళికృష్ణ**



**ఆత్మకూరు,మార్చి25,ప్రభాతవార్త:** మినుము, కంది పంటలను గిట్టుబాటు ధరలకు అమ్ముకోవడానికి ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారని రైతులు తప్పసరిగా రైతు సేవ కేంద్రంలో కొనుగోలు కొరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి మురళికృష్ణ, సహాయ వ్యవసాయ సంచాలకులు ఆంజనేయ, డిపిఎం నరేంద్రరెడ్డి, మండల వ్యవసాయ అధికారి విష్ణువర్ధన్‌రెడ్డిలు అన్నారు. మంగళవారం మండలంలోని శ్రీపతిరావుపేట, పిన్నాపురం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా మాట్లాడుతూ వివిద పంటలలో సస్యరక్షణ చర్యలను గురించి రైతులకు వివరించారు. వ్యవసాయ యాంత్రికరణలో భాగంగా ట్రాక్టర్, పనిముట్లు, పవర్ స్ప్రేయర్ ఇస్తున్నారని కావాల్సిన రైతులు రైతు సేవ కేంద్రాలో ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టు పరిశ్రమ అధికారిణి అరుణ, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతు సేవ కేంద్ర సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గోన్నారు.

# వెల్దుర్తి గ్రామపంచాయతీలో మార్కెట్ వేలాలు వాయిదా

**- బస్టాండ్ వేలంపాట మినహా,మిగతావన్నీ ఈనెల28కి వాయిదా...**



**వెల్దుర్తి,మార్చి25,ప్రభాతవార్త**
వెల్దుర్తి మేజర్ గ్రామపంచాయతీలో మంగళవారం గ్రామసర్పంచ్ ముత్యాల శైలజ అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన మార్కెట్ వేలాలు బస్టాండ్ మినహా మిగతావన్నీ వాయిదా పడినట్లు ఇఒఆర్డీ రవికిశోర్ తెలిపారు. ఈ వేలాలకు డిఎల్‌పిఒ లక్ష్మీ, ఇఒఆర్డీ రవికిశోర్, ఇఒ లక్ష్మీనాథ్‌లు హాజరై వేలంపాట నిర్వహించారు. మండల జడ్పీటిసి దాదిపోగు సుంకన్న సైతం హాజరయ్యారు. బస్టాండ్ మార్కెట్‌లో బాలు, శివలు పోటీపడి బాలు రూ.12లక్షల80వేలకు పాటపాడి దక్కించుకున్నారు. ఇక వారంసంత, మాంసపుఅంగళ్లు, దినమార్కెట్, కూరగాయల అంగళ్లు, షాపింగ్ కాంప్లెక్స్, మార్కెట్‌లోని అంగళ్లు, తదితర వాటికి పాటదారులు డిపాజిట్ కట్టక వేలంపాటకు రానిపక్షంలో వాయిదా వేస్తున్నామని అధికారులు తెలిపారు. పాటదారులు మాత్రం తమకు డిపాజిట్ డిడి రూపంలోనే చెల్లించాలని ముందుగా చెప్పలేదని, తాము నగదు సిద్ధం చేసుకున్నామని మరికొందరు డిడిలు సిద్ధంగా ఉంచుకున్నట్లు వాపోయారు. పాటదారుడు శివ మాట్లాడుతూ తాను బసాండ్‌మార్కెట్‌కు సంబంధించి రూ.12లక్షలు డిపాజిట్ డిడి రూపంలో ఇచ్చి పాట పడానని అయితే తనకు వేలంపాట దక్కలేదన్నారు. ఇక మిగతా వాటికి వేలంపాటలో పాల్గొంటానంటే అధికారులు ససేమిరా అన్నట్లు తెలిపారు. తన డిపాజిట్ డిడి మీద ఇతర వేలంపాటలు పాడుకునే హక్కు తనకు లేదా అని అధికారులతో అన్నారు. మధు అనే పాటదారుడు సైతం అధికారుల నిబంధనలతో తన డిడిని వెనక్కు తీసుకొని వేలంపాట పాడలేదు. అధికారులు సైతం అబ్జెక్షన్ ఉంటే మేము ఒప్పుకోమని చెప్పారు. గత సంవత్సరం కంటే తక్కువగా బస్టాండ్ వేలంపాట దక్కడంపై గ్రామ సర్పంచ్ ముత్యాల శైలజ అధికారులను గత సంవత్సరం కంటే తక్కువ ఎందుకు వేలంపాట జరిపారని ప్రశ్నించారు. డిపాజిట్ సొమ్ము కంటే తక్కువగా వేలంపాట దక్కించుకున్న పక్షంలో మిగతా సొమ్ము పాటదారునికి వెనక్కు ఇవ్వమని అధికారులు చెప్పడతో పాటదారులు వెనక్కు వెళ్లినట్లు తెలిపారు. తమకు ఇచ్చిన గజిట్ పత్రంలో సైతం ఇలాంటి నిబంధనలు లేవని కొత్త నిబంధనలు ఎందుకు చెప్తున్నారో అర్థం కావడం లేదని పాటదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**- డిఎల్‌పిఒకు వినతిపత్రం ఇచ్చిన సిపిఐ నాయకులు...**

వెల్దుర్తి గ్రామపంచాయతీ పరిధిలో దాదాపు 500 కుటుంబాల వారు తోపుడుబండ్లు, తిరుగుతూ వ్యాపారం చేసుకుంటున్నారని సిపిఐ మండల కార్యదర్శి టి.క్రిష్ణ అన్నారు. మేజర్ గ్రామ పంచాయతీలో నిర్వహిస్తున్న వేలంపాట కార్యక్రమం వద్దకు చిరువ్యాపరస్తులతో కలిసి ఆయన డిఎల్‌పిఒ లక్ష్మీ కి వినతిపత్రం సమర్పించారు. గ్రామపంచాయతీ ద్వార వేలంపాట దక్కించుకున్న పాటదారుడు సుంకంను చిరువ్యాపరస్తుల నుంచి వసూలు చేస్తున్నారని సుంకం చెల్లించలేని పరిసితిలో వ్యాపారులు ఉన్నారన్నారు. వారి సుంకాన్ని రద్దుచేయాలని కోరారు. అదేవిధంగా సంతమార్కెట్‌లో ఆదివారం సంతలో చినుకు పడితే చిత్తడవుతుందని, వీధలైట్లు వేయించి మార్కెట్‌లో మౌలికవసతులు కల్పించాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల నాయకులు మాధవస్వామి, చిరువ్యాపరస్తుల సంఘం నాయకులు రామాంజనేయులు, అనిల్, రైతుసంఘం నాయకులు డి.రాజు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో గ్రామ సభలు

**ఉయ్యలవాడ, మార్చి 25, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని అర్ పాంపల్లె గ్రామంలో మంగళవారం గ్రామ సభలు నిర్వహించినట్లు మండల సర్వేయర్ విజయలక్ష్మి తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామల్లో ఉండే రైతులకు తమకు సంబంధించినటువంటి భూములకు గాను ఏమైనా సమస్యలు ఉంటే పొలం అన్‌లైన్ కాకపోయినా ఒకరిపొలం వేరొకరికి ఎక్కించినా తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కారం అయ్యేలా చుస్తామన్నారు. గ్రామాల్లో ఎక్కువగా ఒకరికి సంబంధించినటువంటి భూమి మరోకరు అన్‌లైన్ చేసుకోవడం చేత తరచు గొడవలు పడుతూ తమ ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. అలా జరగకుండా అందరు బాగుండాలంటే తమకు సంబంధించిన భూములు ఏవైనా సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కారం అయ్యేలా చుస్తామని ఆమె అన్నారు. ఈకార్యక్రమంలో విఆర్వో దస్తగిరి, విలేజ్ అగ్రికల్చర్ ఆఫీసర్ వెంకటేశ్వర్‌రెడ్డి, గ్రామ సర్వేయర్ ప్రదీప్, తలారిలు, రైతన్నలు పాల్గొన్నారు.

## వయస్సు చిన్నది మనస్సు పెద్దది



**ఆలూరు రూరల్, మార్చి25, ప్రభాతవార్త:**
ఆలూరు పట్టణంలో అబ్దుల్ రౌఫ్, రేష్మా దంపతుల కుమారుడు ఇస్రా అలీసా నారాయణ స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్నారు. ఈ వయస్సులు సినిమాలు, షికార్లు మరియు మొబైల్స్‌కు అలవాటుపడిన విద్యార్థులు ఎంతో మంది ఉన్నారు. అలా కాకుండా ఈ అబ్బాయి వారి తల్లిదండ్రులు ఇచ్చిన ప్యాకెట్ మనీని దాచిపెడుతూ ఆ డబ్బుతో పేదరికంలో ఉన్న ముస్లిం సోదరులకు తన వంతుగా రంజాన్ తోఫాను పంపిణీ చేస్తున్నారు. దాదాపుగా గత ఐదు సంవత్సరాల నుండి ఇలా ముస్లిం సోదరులకు తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తుండడంతో ముస్లిం పెద్దలు ఆ అబ్బాయిని అభినందిస్తున్నారు. అయితే ఇస్రాఅలీసా మాట్లాడుతూ రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని తాను కూడా ఉపవాసం ఉన్నానని తెలిపారు. ఈ రంజాన్ మాసంలో పేదలకు సహాయ సహకారాలు అందించాలని గురువుగారు చెప్పడంతో మా అమ్మనాన్న ఇచ్చిన ప్యాకెట్ మనీని వృథా చేయకుండా ఆ డబ్బుతో పేద కుంబాలైన ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. అందుకునే ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా 40 కుటుంబాలకు తోచిన సహాయం అందజేయడం జరిగిందని తెలియజేశారు. ఇలాగే ప్రతి ముస్లిం విద్యార్థి ఇస్రా అలీసాను ఆదర్శంగా తీసుకుని పేద ముస్లిం సోదరులకు సహాయ సహకారాలు అందించాలని కొంత మంది ముస్లిం మత పెద్దలు సూచిస్తున్నారు.

## మేటీలు బాధ్యతగా కూలీలకు పని కల్పించాలి

**- కోర్స్ డైరెక్టర్ ఏసుదాసు**



**బేతంచెర్ల, మార్చి25, ప్రభాతవార్త:**
జాతీయ ఉపాధిహామీ పథకంలో కూలీల కుటుంబాలకు పని కల్పించే బాధ్యత మేటీలదేనన్న విషయాన్ని ప్రతిఒక్క మేటీ గుర్తించాలని కోర్స్ డైరెక్టర్ ఏసుదాసు అన్నారు. మేటీలకు విధులు, బాధ్యతల పై ఎంపిడివో ఫజల్ రహిమాన్ అధ్యక్షతన అన్ని గ్రామ పంచాయతీల మేటీలకు శిక్షణ తరగతిని మంగళవారం స్థానిక ఎంపిడివో కార్యాలయం నందు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసుదాసు మాట్లాడుతూ ఒక శ్రమశక్తి సంఘానికి 50 మంది ఉపాధి కూలీలు మేటీని ఎన్నుకోవాలని మేటీ ద్వారా ప్రతి రోజు కొలతలు ఇవ్వాలన్నారు. పని ప్రారంభించిన తరువాత హాజరువేయడం, వారం చివరలో టెక్నికల్ అసిస్టెంట్లకు పని జరిగిన కొలతలు చూపడంలో సహకరించాలన్నారు. శాశ్వతంగా చూపెట్టబడే పనుల్లో భాగంగా ఫారంఫండ్స్, హార్టికల్చర్, కొత్త కుంటలు తయారు చేయడం వంటి పనులు చేపట్టాలన్నారు. పనికి హాజరైన వారి జాబ్‌కార్డు పూర్తి చేయడం, హాజరైన కూలీలకు సగటు వేతనం రూ.300లు ఉండేలాగా కొలతలు ఇచ్చి పనిచేయించాలని సూచించారు. ఎంపిడివో మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం 60:40శాతం నిధులు కేంద్రం నుండి రావడం జరుగుతుందని కావునా జాబ్‌కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి వంద రోజులు పని కల్పించేలాగా చర్యలు తీసుకోవాలన్నారు. మన గ్రామానికి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం ఉంటుందన్న విషయాన్ని గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో శేషన్న, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, అన్ని గ్రామాల మేటీలు పాల్గొన్నారు.